




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 8 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 14 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## జమ్మూకాశ్మీర్‌లో వరుస ఎన్‌కౌంటర్లు



### ఓ జవాను మృతి, ఇద్దరు ఉగ్రవాదులు హతం


శ్రీనగర్: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న జమ్మూకాశ్మీర్‌లో మరోసారి కాల్పుల మోత కలకలం రేపింది. వరుసగా రెండు ఎన్ కౌంటర్లు జరగడం కలవరం రేపుతోంది. తాజాగా కఠువాలో జరిగిన ఎన్?కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను భారత సైన్యం మట్టుపెట్టింది. మరోవైపు, కిశ్త్వార్ జిల్లాలో జరిగిన మరో ఎన్?కౌంటర్‌లో మిగతా 2లో..

## ఆర్టికల్ 370 దెబ్బ ?



### కశ్మీర్ లోయలో సగం సీట్లకు కూడా పోటీ చేయని బీజేపీ..!

జమ్మూ కాశ్మీర్ : జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు కేంద్రంలో అధికార బీజేపీకి సంకటంగా మారాయి. ఆర్టికల్ 370 రద్దు చేసి కశ్మీర్లో ఉగ్రవాదాన్ని రూపుమాపామని పైకి చెప్పుకుంటున్న బీజేపీ.. త్వరలో అక్కడ జరిగే ఎన్నికల్లో అన్ని సీట్లలో పోటీ చేసేందుకు మాత్రం ముందుకు రావడం లేదు. ముఖ్యంగా ముస్లింల ప్రభావం ఎక్కువగా ఉండే కాశ్మీర్ మిగతా 2లో..



# 18న ఏపీ కేబినెట్ భేటీ

### వరదల నియంత్రణ, అమరావతి సహా కీలక నిర్ణయాలకు ఛాన్స్..!

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :
ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక పలు కేబినెట్ సమావేశాలు జరిగాయి. అయితే వాటన్నింటి కంటే ముఖ్యంగా ఈసారి కేబినెట్ భేటీ జరగబోతోంది. ఈ నెల18న జరిగే కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు రాబోతున్నాయి. అలాగే ప్రభుత్వం పలు సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందులో వరదల నియంత్రణ, అమరావతి రాజధాని అభివృద్ధితో పాటు పలు అంశాలు ఉంటాయని తెలుస్తోంది. రాష్ట్రాన్ని ఇటు విజయవాడ వరదలు, అటు ఏలేరు వరదలు చుట్టుముట్టాయి. భారీ వర్షాలకు తోడు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన నీరు గండ్లు తెంపుకుని వేల కొద్దీ గ్రామాల్ని ముంచెత్తింది. అలాగే విజయవాడ నగరంపైనా తీవ్ర ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో వరదల నియంత్రణ కోసం బుడమేరు ఆధునికీకరణ, ఆక్రమణల తొలగింపు మిగతా 2లో..

## చంద్రబాబు అభ్యర్ధనకు మోదీ అంగీకరిస్తారా..!



ఏపీలో ప్రధాన ప్రాజెక్టుల భవిష్యత్ కేంద్ర సహకారం పైన ఆధార పడింది. అమరావతి, పోలవరం విషయంలో కేంద్రం ఇప్పటికే సానుకూలంగా స్పందించింది. అమరావతికి రూ 15 వేల కోట్ల రుణం ఇప్పించేందుకు ముందుకు వచ్చింది. పోలవరం మిగతా 2లో..

### తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై

## ఈవో ప్రత్యేక సమీక్ష



తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :
తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం సాయంత్రం టీటీడీ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. అక్టోబరు 8వ తేదీన గరుడసేవ రోజున అదనపు పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని విజిలెన్స్ అధికారులను ఈవో శ్యామలరావు ఆదేశించారు. తిరుమలలో ప్రస్తుతం ఉన్న ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు కలిపి మిగతా 2లో..

### హైదరాబాద్‌లో ట్రాఫిక్ వాలంటీర్లుగా

## ట్రాన్స్‌జెండర్లు!



హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :
హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సిటీలో ట్రాఫిక్‌పైఅధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, క్లీనింగ్, పరిశుభ్రత, ట్రాఫిక్ అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు. హైదరాబాద్ నగరంలో రోజుకు రోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న విషయం తెలిసిందే. ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రధాన రహదారులతోపాటు కాలనీల్లోనూ ట్రాఫిక్ జాం అవుతోంది. ఈ క్రమంలోనే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించేందుకు సీఎం రేవంత్ రెడ్డి మిగతా 2లో..

## ఏలేరు ముంపూ మానవ తప్పిదమే

### వరదల్ని అడ్డుకోవడమే రావట్లేదన్న జగన్..!



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :
ఏలేరు వరదలకు కారణమైన భారీ వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఉందని, అయినా ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలమైందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ ఆరోపించారు. ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇవాళ జగన్ పర్యటించారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోకి మిగతా 2లో..

## ఆంధ్రాలో ఇసుక అక్రమ మైనింగ్

### గత ప్రభుత్వం తీరుపై సుప్రీం కోర్టు అసహనం



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :
ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వంలో ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారానికి సంబంధించి సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. అధికారుల తీరుపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంపై హరిత ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును సవాలు మిగతా 2లో..

## విజయవాడ రైల్వేస్టేషన్‌కు మోడీ వరం




విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :
దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ రైల్వేస్టేషన్ కు అరుదైన గుర్తింపు లభించింది. ఈ స్టేషన్ ఎన్ఎస్‌జీ-1 హోదా దక్కించుకుంది. దేశంలో ఉన్న టాప్-28 రైల్వేస్టేషన్ల ఎలైట్ జాబితాలో పేరు సంపాదించుకుంది. దక్షిణ మధ్య రైల్వేపరిధిలో సికింద్రాబాద్ తర్వాత ఈ హోదా దక్కించుకున్న ఏకైక స్టేషన్ విజయవాడ కావడం గమనార్హం. ఎన్ఎస్‌జీ-1 మిగతా 2లో..

### అప్పట్లో గంటా రాజీనామా

## ఇప్పుడు శ్రీభరత్, పల్లా శ్రీనివాసరావు ?



విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :
ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక వరదలు మినహా పెద్దగా సమస్యలు ఏవీ తలెత్తలేదు. కానీ తాజాగా విశాఖలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం అడుగులు వేయబోతోందన్న వార్తలు కలకలం రేపాయి. దీంతో తిరిగి కార్మికులు నిరసన బాట మిగతా 2లో..

### జగన్ విమర్శలకు

## వర్మ ఘాటు కౌంటర్

### లక్షల మందిని చంపాలనుకున్నావ్..!



పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్
ఏపీలో ఇవాళ ఏలేరు వరద ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన విపక్ష వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు పిఠాపురం టీడీపీ నేత వర్మ ఘాటు కౌంటర్ ఇచ్చారు. ముఖ్యంగా ఏలేరు వరదల గురించి ముందే తెలిసినా ప్రభుత్వం బాధి తుల్ని అప్రమత్తం చేయలే దని, ఇది మరో మానవ తప్పిదం అంటూ జగన్ చేసిన వ్యాఖ్య లపై వర్మ మండిపడ్డారు. విజయవాడ వరదల విషయంలో జగన్ చేసిందేంటని ఆయన ప్రశ్నించారు. కృష్ణానదిలో బోట్లు వదిలి లక్షలాదిమందిని చంపాలని చూశారని వైసీపీ అధినేత జగన్ పై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు ఏలేరులో పర్యటించిన జగన్ మిగతా 2లో..



## కృష్ణాజిల్లాలో వైసీపీకి బిగ్ షాక్

విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :
ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేక , కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితమైంది జగన్ పార్టీ. కూటమి దెబ్బకు వైసీపీ ఇప్పట్లో కోలుకునేలా కనిపించడం లేదు. ఎన్నికల్లో దారుణంగా ఓడిపోవడంతో నాయకులు ఒకొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్సీలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు పార్టీతో పాటు పదవులకు సైతం రాజీనామా చేశారు. ఇప్పటికే పలువురు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ కండువా కప్పుకున్నారు. తాజాగా వైసీపీకి ఉమ్మడి కృష్ణాజిల్లాలో బిగ్ షాక్ తగిలింది. జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆయనతో పాటు పలువురు వైసీపీ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అంతా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి నారా లోకేష్ సమక్షంలో రాఘవేంద్ర మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## జమ్మూకాశ్మీర్‌లో వరుస ఎన్‌కౌంటర్లు

ఒక సైనికుడు ప్రాణాలు కోల్పోగా.. ముగ్గురు సైనికులు గాయ పడ్డారు. ఈ విషయాన్ని సైనిక వర్గాలు వెల్లడించాయి. మరి కొద్ది రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ప్రాంతాల్లోనే ఈ ఎన్‌కౌంటర్లు జరగడం ఆందోళన కలిగిస్తోంది. కిశ్త్‌వార్‌లోని ఉగ్రవాదుల కదలికలు ఉన్నాయని మొదటగా ఇంటలిజెన్స్ నుంచి సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం, జమ్మూకాశ్మీర్ పోలీసులతో కలిసి ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ చేపట్టింది. శుక్రవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ఉగ్ర వాదులు ఉన్న ప్రాంతాన్ని సైనికులు గుర్తించారు. అనంతరం భద్రతా దళాలు - ఉగ్రవాదుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఓ జవాను అమరుడవగా.. మరో ముగ్గురు గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని సమీపంలోని కమాండ్ సెంటర్‌కు తరలించారు. ఉగ్రవాదుల కోసం భద్రత దళాలు ఇంకా వేట కొనసాగిస్తున్నాయి. జులైలో డోడా జిల్లాలో నలుగురు సైనికులు మరణించిన ఘటనలో ఈ ఉగ్రవాదుల ప్రమేయం ఉన్నట్లు సైనిక వర్గాలు భావిస్తున్నాయి. ఉగ్రవాదుల నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపాయి. మరోవైపు కరువా జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు భారత సైనికులు. కాగా, మరి కొద్ది రోజుల్లోనే చీనాబ్ లోయలోని కిశ్త్‌వార్, డోడా, రాంబన్ జిల్లాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమయంలోనే వరుస ఎన్‌కౌంటర్లు జరగడం కలవరానికి గురిచేస్తున్నాయి. దక్షిణ కాశ్మీర్ అనంత్‌నాగ్, షోపియన్, పుల్వామా, కుల్గాం జిల్లాల్లోని 16 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్ 18న ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ తోపాటు ప్రాంతీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో మునిగిపోయాయి.

## ఆర్టికల్ 370 దెబ్బ ?

లోయలో కనీసం సగం సీట్లలో కూడా పోటీ చేయడం లేదు. దీంతో కాషాయ నేతలు పైకి చెబుతున్న మాటలకూ, క్షేత్రస్థాయిలో పరిస్థితులకూ పూర్తిగా తేడా ఉందని అర్థమవుతోంది. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మొత్తం 90 సీట్లు ఉన్నాయి. ఇందులో జమ్మూ ప్రాంతంలో 43 సీట్లు ఉంటే కాశ్మీర్ లోయలో మాత్రం 47 సీట్లు ఉన్నాయి. ఇందులో జమ్మూ ప్రాంతంలోని 43 సీట్లకు అభ్యర్థుల్ని ప్రకటించిన బీజేపీ.. కాశ్మీర్ లోయకు వచ్చే సరికి మాత్రం కేవలం 19 సీట్లకే అభ్యర్థుల్ని ప్రకటించింది. అంతే కాదు ఇక్కడ మిగతా సీట్లలో పోటీ చేయడం లేదని కూడా తేల్చిచెప్పేసింది. దీంతో కాశ్మీర్ లోయలో పోటీకి బీజేపీ ఎందుకు అంత భయపడుతుందనే చర్చ జరుగుతోంది. జమ్మూకాశ్మీర్‌లో వరుస ఎన్‌కౌంటర్లు: ఓ జవాను మృతి, ఇద్దరు ఉగ్రవాదులు హతం అయితే జమ్మూలో పోటీ చేస్తున్న 43 సీట్లు, కాశ్మీర్ లోయలో పోటీ చేస్తున్న 19 సీట్లూ కలుపుకుంటే బీజేపీ ఈసారి ఎన్నికల్లో మొత్తం 62 సీట్లలో మాత్రమే పోటీ చేస్తున్నట్లయింది. మిగిలిన 27 సీట్లపై ఆశలు వదులుకుంది. గతంలో ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్ లో పరిస్థితులు పూర్తిగా తమకు అనుకూలంగా మారాయని చెప్పుకున్న బీజేపీ ఇప్పుడు ఎందుకు పోటీకి ముందుకు రావడం లేదనే చర్చ మొదలైంది. కొందరు బీజేపీ నేతల వాదన ప్రకారం ఆ 27 సీట్ల సంగతి పక్కనబెడితే ప్రస్తుతం అభ్యర్థుల్ని నిలబెట్టిన 19 సీట్లలోనూ గెలుపు ఆశల్లేవని చెబుతున్నారు. వీరిని కేవలం డమ్మీ అభ్యర్థులుగానే నిలబెట్టినట్లు వారు అంతర్గత చర్చల్లో చెప్పుకుంటున్నారు. మరి జమ్మూకశ్మీర్ లో అధికారం సాధించడం ఎలా అని అడిగితే జమ్మూలో నిలబెట్టిన అందరు అభ్యర్థుల్ని గెలిపించుకోవడం లేదా మెజార్టీ అభ్యర్థుల్ని గెలిపించుకుంటే మ్యాజిక్ మార్కుకు అవసరమైన 46 సీట్లకు కొందరు స్వతంత్రుల్ని కలుపుకోవచ్చని భావిస్తోందట.

## 18న ఏపీ కేబినెట్ భేటీ

కోసం ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే వరద నష్టం అంచనాతో పాటు భవిష్యత్తులో వరదల నియంత్రణకు ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీ సమావేశమైంది. అలాగే అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభంపై ఈసారి కేబినెట్ లో చర్చించి ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే వరల్డ్ బ్యాంక్ తో పాటు ఆసియా అభివృద్ధి బ్యాంక్ ప్రతినిధులు అమరావతిలో పర్యటించి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ వరదలపైనా ఆరా తీశారు. అయితే అమరావతి రాజధానికి వరదల ముప్పు లేదని వారికి సీఆర్డీఏ అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలో త్వరలో ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ కలిపి 15 వేల కోట్ల మేర రుణం అందించే అవకాశాలున్నాయి. ఇది వచ్చాక చేపట్టబోయే కార్యక్రమాలపై కేబినెట్లో చర్చించనున్నారు. అలాగే రాష్ట్రంలో మరికొన్ని ఇతర అంశాలపైనా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనుంది.

### చంద్రబాబు అభ్యర్దనకు మోదీ అంగీకరిస్తారా..!

కొత్త డీపీఆర్ కు ఆమోదం తెలిపింది. ఇదే సమయంలో ఏపీ ప్రభుత్వం నుంచి కేంద్రానికి తాజాగా మరో అభ్యర్థన అందింది. దీని పైన ఇప్పుడు తీసుకొనే నిర్ణయం పోలవరం ప్రాజెక్టుకు కీలకంగా మారనుంది.

**కేంద్రానికి ప్రతిపాదన :** పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్రానికి మరో ప్రతిపాదన సిద్ధం చేసింది. పోలవరం ప్రాజెక్టులో అత్యంత ప్రధానమైన కొత్త డయాఫ్రం వాల్, దానిపై ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం నిర్మాణాలను సమాంతరంగా చేపట్టేందుకు తక్షణమే రూ.7 వేల కోట్లు మంజూరు చేయాలంటూ కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ కోరనుంది. ప్రాజెక్టులో మిగిలిన ప్రధాన డ్యాం పనులు పూర్తి చేసేందుకు రూ.12,127 కోట్లు కేటాయించాలని కేంద్ర కేబినెట్ ఇప్పటికే నిర్ణయించింది. ఈ సమాచారాన్ని కేంద్ర జలశక్తి శాఖ రాష్ట్రానికి చేరవేసింది.

**తాజా నిర్ణయంతో :** 2025 మార్చిదాకా అవసరమయ్యే నిధుల కోసం అభ్యర్థన పంపాలని సూచించింది. దీంతో వెంటనే రూ.7 వేల కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు విజ్ఞాపన పంపనుంది. కేంద్రం తప్పకుండా సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తోంది. ఇంకోవైపు.. ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,127 కోట్లు మంజూరు చేసేందుకు అంగీకరించడం.. కొత్త వాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణాలను వచ్చే నవంబరు నుంచే మొదలుపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

**ప్రభుత్వం కసరత్తు :** కొత్త టెండర్లకు వెళ్లకుండా.. ఇప్పటికే నిర్మాణ పనులు చేపడుతున్న మేఘా ఇంజనీరింగ్ సంస్థకే వాటి నిర్మాణ పనులు అప్పగించాలని నిర్ణయించారు. ఈ మేరకు జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఇటీవల మెమో జారీ చేశారు. నవంబరు నుంచి కొత్త వాల్ నిర్మాణ పనులు చేస్తూనే.. దానిపై సమాంతరంగా ఈసీఆర్ఎఫ్ డ్యాం కూడా కట్టడం వల్ల రెండు సీజన్లు కలిసొస్తాయని.. ఏడాదిన్నరలోనే ఈ రెండు కీలక నిర్మాణాలు పూర్తవుతాయని విశ్వసిస్తోంది. జలశక్తి శాఖ కూడా 2027 నాటికి పోలవరం తొలిదశ పూర్తికావాలని లక్ష్యం విధించింది. దీంతో, ఇప్పుడు కేంద్ర నిర్ణయం ఏంటనేది కీలకంగా మారుతోంది.

## ఈవో ప్రత్యేక సమీక్ష

దాదాపు 11, 000 వాహనాలను పార్క్ చేయడానికి సరిపోతాయని అంచనా వేశామని సంబంధిత అధికారులు టీటీడీ ఈవో శ్యామలరావుకు వివరించారు. అదనపు పార్కింగ్ ప్రాంతాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, బందోబస్తు, అదనపు సిబ్బంది, సీసీటీవీలు, అదనపు లగేజీ సెంటర్ ఏర్పాట్ల కోసం స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని టీటీడీ ఈవో శ్యామలరావు ఆదేశించారు. అనంతరం ఇంజినీరింగ్ పనుల పురోగతి, రవాణా, వసతి, తాగు నీరు, అన్నప్రసాదాల పంపిణీ, సరిపడా శ్రీవారి సేవకుల ఏర్పాటు, ఉద్యానవన విభాగం అలంకరణలు, తగినన్ని లడ్డూల నిల్వ, ఉత్తమ కళా బృందాల ఎంపిక, అదనపు మరుగుదొడ్లు తదితర అంశాలపై టీటీడీ ఈవో శ్యామలరావు సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంతకుముందు లడ్డూ కాంప్లెక్స్, పోటును సంబంధిత అధికారులతో కలిసి టీటీడీ ఈవో శ్యామలరావు పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా లడ్డూ కౌంటర్లు, బూందీ పోటులను సందర్శించి లడ్డూల పంపిణీ, బూందీ తయారీ ప్రక్రియను పర్యవేక్షించి శ్రీవారి పోటుపై సేఫ్టీ ఆడిట్ చేపట్టాలని టీటీడీ ఈవో శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీకి చెందిన వివిద విభాగల సీనియర్ అధికారులు, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్లు!

పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయడంలో ట్రాన్స్ జెండర్లను వాలంటీర్లుగా ఉపయోగించుకోవాలని సూచించారు. హోంగార్డ్స్ తరహాలో ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించాలన్నారు. ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్ అండ్ బీ టెండర్లు పొంది పనుల్లో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు పూర్తి చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తి స్థాయిలో నివేదికను 15 రోజుల్లోగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తప్పుడు రిపోర్టులు ఇస్తే అధికారులపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

14 నుంచి ఈ రూట్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

సైబర్ టవర్స్ నుంచి యశోద ఆస్పత్రి వరకు రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న క్రమంలో ఆ రూట్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు. సెప్టెంబర్ 14 నుంచి 30 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. సైబర్ టవర్స్, 100 ఫీట్ జంక్షన్, కొత్తగూడ నుంచి జేఎన్టీయూ, మూసాపేట్ వైపు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ లేకుండా వెళ్లాలంటే వేరే రూట్లలో వెళ్లాలని సూచించారు. టోడీ కాంపౌండ్ నుంచి 100 ఫీట్ జంక్షన్ మీదుగా జేఎన్టీయూ, మూసాపేట్ వైపు వెళ్లే ట్రాఫిక్ పర్వతనగర్ జంక్షన్ దగ్గర టర్న్ తీసుకుని ఖైత్లాపూర్ బ్రిడ్జి మీదుగా వెళ్లాలని తెలిపారు.

## వర్మ ఘాటు కౌంటర్

కూటమి సర్కార్ పై విమర్శలు చేసిన నేపథ్యంలో వర్మ ఘాటుగా స్పందించారు. ఎవరో రాసిన ఉత్తరాన్ని జగన్ చదివారని ఎద్దేవా చేసిన వర్మ, కాంట్రాక్టర్లను బెదిరించి రివర్స్ టెండరింగ్ చేశారని ఆరోపించారు. ఏలేరు విషయంలో జగన్ చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని వర్మ ఆరోపించారు. ఏలేరులో జగన్ ఆటలు సాగనివ్వబోమని వర్మ హెచ్చరించారు. ఏలేరు వరద ప్రాంతాల్లో ఇప్పటికే పవన్ కళ్యాణ్ కూడా పర్యటించి వెళ్లారు. అక్కడ వరదలకు ఏలేరు రిజర్వాయర్ లో నీటిని ఎక్కువగా నిల్వ చేయడమే అని జగన్ విమర్శలు గుప్పించారు. దీంతో కూటమి సర్కార్ లో పార్టీలు ఘాటుగా స్పందిస్తున్నాయి. ఏలేరు వరదలకు చంద్రబాబే కారణమన్న వ్యాఖ్యల్ని తిప్పికొడుతున్నాయి. ఇదే క్రమంలో వర్మ కూడా తనదైన శైలిలో జగన్ పై విమర్శలు గుప్పించారు. దీనిపై వైసీపీ నేతలు స్పందించాల్సి ఉంది.

## ఏలేరు ముంపూ మానవ తప్పిదమే

వచ్చే వరద ప్రాంతాల్లో పర్యటించిన జగన్.. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏలేరు వరదలను అడ్డుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జగన్ విమర్శించారు. ఏలేరు రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో ఉన్నప్పటికీ వరదల నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జగన్ ఆరోపించారు. సీఎం చంద్రబాబుకు మానవత్వం ఉంటే ఓ ప్రత్యేకాధికారిని నియమించి ఏలేరు వరదల్ని అడ్డుకునే వారని తెలిపారు. ఐఎండీ నుంచి పూర్తి సమాచారం ఉన్నప్పటికీ చంద్రబాబు నిర్లక్ష్యంగా ఉండిపోవడం వల్లే ఏలేరు వరదలు వచ్చాయని విమర్శించారు. ఏలేరు రిజర్వాయర్ పూర్తి నీటి మట్టానికి చేరుకున్నప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించలేదన్నారు. ఏలేరు రిజర్వాయర్ లో నీటి ఇన్ ఫ్లో ఎలా వచ్చిందో, దాన్ని వదలకుండా ప్రభుత్వం ఎలా వదిలేసిందో జగన్ వివరించారు. అందుకే ఈ వరదలు కూడా మానవ తప్పిదమే అన్నారు. బాధ్యతలేని ప్రభుత్వం ప్రజల ప్రాణాల్ని లెక్కలేకుండా వ్యవహరించిందన్నారు. చంద్రబాబు గోబెల్స్ ప్రచారంలో దిట్ట అని, ఆ అబద్ధాలను సైతం అమ్మగలిగిలిన సామర్థ్యం ఆయనకే ఉందన్నారు. కాలవల ఆధునీకీరణ చేయడంలోనూ చంద్రబాబు విఫలమయ్యారని జగన్ విమర్శించారు. అప్పట్లో తన తండ్రి వైఎస్సార్ కాలవల ఆధునికీకరణ చేపట్టారని, ఆ తర్వాత ఎవరూ దాన్ని పట్టించుకోలేదన్నారు.

## ఆంధ్రాలో ఇసుక అక్రమ మైనింగ్

చేస్తూ జేపీ పవర్ వెంచర్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జేపీ పవర్ వెంచర్స్ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు విచారించింది. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు పలు అంశాలను లేవనెత్తింది. షోకాజ్ నోటీసులు, ఎఫ్ఐఆర్ లు అన్నీ ఇదే ఏడాది జులై, ఆగస్టులోనే ఎందుకు ఉన్నాయని, షోకాజ్ నోటీసులు అన్నీ ఓకే తరహాలో ఉండటంపై సుప్రీం కోర్టు అసహనంవ్యక్తం చేసింది. మేము గతంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన తర్వాత కూడా జులై, ఆగస్టు నెలల్లోనే షోకాజ్ నోటీసులు జారీ చేయడంలో ఎందుకు తాత్సార్యం చేశారని సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ప్రభుత్వం మారిన తర్వాత కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాది సుప్రీంకోర్టుకు చెప్పారు. ఇప్పటి వరకు 9 మందిపై కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, అక్రమ మైనింగ్ వ్యవహారం దాదాపు అరికట్టామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాది సుప్రీంకోర్టుకు చెప్పారు. తాము ఎక్కడా అక్రమ మైనింగ్ పాల్పడలేదని, ఈ వ్యవహారంపై తమపై ఎక్కడా కేసులు నమోదు కాలేదని జేపీ పవర్ వెంచర్స్ తరపు న్యాయవాది సుప్రీం కోర్టుకు చెప్పారు. అయితే మైనింగ్ చేసిన తర్వాత తప్పకకుండా సమాధానం ఇవ్వవలసిందే అని సుప్రీంకోర్టు ధర్మాసనం జేపీ పవర్ వెంచర్స్ కు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో తాము ఇప్పటికీ నోటీసులు జారీ చేశామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాది సుప్రీం కోర్టుకు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో మైనింగ్ వ్యవహారంపై అన్ని రకాల ఉల్లంఘనలు జరిగాయని న్యాయవాది నాగేంద్ర కుమార్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో హరిత ట్రైబ్యునల్ జేపీ పవర్ వెంచర్స్ కు భారీ జరిమానా విధించింది. హరిత ట్రైబ్యునల్ తీర్పును సవాలు చేస్తూ జేపీ పవర్ వెంచర్స్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. జేపీ పవర్ వెంచర్స్ దాఖలు చేసిన పిటిషన్ విచారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో అక్రమ మైనింగ్ నిలుపుదల చేయాల్సిందే అని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## విజయవాడ రైల్వేస్టేషన్‌కు మోడీ వరం

హోదాను రూ.500 కోట్ల వార్షికాదాయం దాటిని రైల్వేస్టేషన్లకు లేదంటే రెండు కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించే స్టేషన్ కు ఇస్తారు.

గతంలో త్రుటిలో కోల్పోయింది

భారతీయ రైల్వే ఈ విధానాన్ని 2017-18 సంవత్సరంలో తీసుకువచ్చింది. అప్పట్లో త్రుటిలో ఈ అవకాశాన్ని బెజవాడ స్టేషన్ కోల్పోయింది. ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ ఎన్ఎస్‌జీ-1 స్టేషన్లపై సమీక్ష చేయగా రూ.528 కోట్ల ఆదాయంతో చోటు సంపాదించుకుంది. వాణిజ్యపరంగా, ప్రయాణికులద్వారా ఈ స్టేషన్ కు అత్యధిక ఆదాయం వస్తుంది. కీలకమైన చెన్నై-న్యూఢిల్లీ, చెన్నై-కోల్ కతా మార్గంతోపాటు మచిలీపట్నం, నర్సాపూర్, గుంటూరు, గుంతకల్లు, కర్నూలు మీదగా బెంగళూరు చేరుకునే వెసులుబాటు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఉంది. మనదేశంలో అత్యధిక రద్దీ ఉండే స్టేషన్ తోపాటు దేశంలో అతిపెద్ద రైల్వే జంక్షన్ గా కూడా పేరు తెచ్చుకుంది.

విశాఖ మార్గంలో మూడోలైను నిర్మాణం

విజయవాడ నుంచి విశాఖపట్నం మార్గం అత్యంత రద్దీగా ఉంటుంది. దీన్ని నివారించేందుకు ఈ మార్గంలో మూడో రైల్వేలైను నిర్మాణం జరుగుతోంది. అలాగే మరో రద్దీ మార్గమైన విజయవాడ-గూడూరు మార్గంలో కూడా మూడో రైల్వే లైను నిర్మాణం జరుగుతోంది. ఇవి అందుబాటులోకి వస్తే ఏ రైలును క్రాసింగ్ కోసం ఇతర స్టేషన్లలో నిలపాల్సిన అవసరం ఉండదు. అలాగే విశాఖపట్నం నుంచి కర్నూలు వరకు హైస్పీడ్ రైలు మార్గం ఏర్పాటు చేసేందుకు సర్వే జరుగుతోంది. ప్రస్తుతం విజయవాడ, గుంటూరు రైల్వే జంక్షన్ల నుంచి రైళ్ల రాకపోకలు చాలా ఎక్కువగా ఉండటంతో భారతీయ రైల్వేలో ఇవి అత్యంత కీలకంగా మారాయి.

## ఇప్పుడు శ్రీభరత్, పల్లా శ్రీనివాసరావు ?

పట్టారు. అదే సమయంలో రాజకీయ పార్టీలు కూడా స్టీల్ ప్లాంట్ వ్యవహారాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు రంగంలోకి దిగుతున్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉద్యమం జోరుగా సాగుతున్న సమయంలో టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా చేశారు. స్పీకర్ ను కలిసి తన రాజీనామా ఆమోదించమని కూడా కోరారు. అయితే ఎన్నికల వరకూ ఇది తేలలేదు. ఇప్పుడు మరోసారి విశాఖలో స్టీల్ ప్లాంట్ నిరసనలు మిన్నంటడంతో ఈసారి టీడీపీ నేతల రాజీనామాలకు విపక్ష వైసీపీ డిమాండ్లు మొదలుపెట్టింది. ఇదే క్రమంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త డిమాండ్ తెరపైకి తెచ్చారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో అధికార పార్టీ విఫలమైందని, అందుకు బాధ్యతగా విశాఖ టీడీపీ ఎంపీ శ్రీభరత్ తో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా అయిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రాజీనామాలు చేయాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ ట్వీట్ చేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలనే కేంద్రం నిర్ణయానికి నిరసనగా అప్పటి తెలుగుదేశం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 2021 ఫిబ్రవరిలో తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారని, ఆయన రాజీనామాను 2024 జనవరిలో స్పీకర్ ఆమోదించారని గుర్తుచేసారు. అప్పటి గంటా శ్రీనివాసరావు గారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత వైజాగ్ పార్లమెంటు సభ్యుడు భరత్ మతుకుమల్లి శ్రీభరత్, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వెంటనే రాజీనామా చేయాలని సాయిరెడ్డి డిమాండ్ చేశారు. వారు అలా రాజీనామా చేయకపోయినా, ప్రభుత్వంపై వత్తిడి చేయకపోయినా చరిత్ర వారిని ద్రోహులుగా, మోసగాళ్లుగా పరిగణిస్తుందన్నారు. ప్రజలు వారిద్దరినీ క్షమించరు. వారు చేసిన ద్రోహానికి వారిద్దరికీ గట్టి గుణపాఠం జనం చెబుతారంటూ సాయిరెడ్డి ట్వీట్ ముగించారు.

# తగ్గుతున్న కొల్లేరు

**వరదలంక గ్రామాలను వీడని ముంపు**

**ఏలూరు-కైకలూరు, ఇతర మార్గాల్లో పునరుద్ధరణ కాని రాకపోకలు**



**దెందులూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** కొల్లేరు వరద తగ్గుముఖం పట్టింది. ప్రధానంగా బుడమేరు ఉగ్రరూపంతో ముంపు బారిన పడిన కొల్లేరు లంక గ్రామాల్లో వరద తగ్గుతోంది. రెండు రోజుల క్రితం వరకు 3.50 అడుగులకుపైగా నమోదైన కొల్లేరు నీటిమట్టం గురువారం నాటికి మూడు అడుగుల దిగువకు చేరింది. దీంతో గ్రామాల్లోని వీధుల్లోకి చేరిన నీరు వెనక్కి లాగుతోంది. వర్షాలు తగ్గినా ఎగువ నుంచి డ్రెయిన్లు, తమ్మిలేరు, బుడమేరు ద్వారా కొల్లేరులోకి నీరు పెద్దఎత్తున రావడంతో వరద ఉధృతి గురువారం వరకూ కొనసాగింది. రహదారులపై వరదనీరు, బురద వరదలతో లంక గ్రామాల్లోకి నీరు చేరగా వేలాది ఎకరాల్లో చేపల చెరువులు ముంపు బారినపడ్డాయి. ఏలూరు మండలంలోని గుడివాకలంక, మొండికోడు రహదారులు, ఏలూరు-కైకలూరు రహదారి, పెదపాడు మండలంలోని సత్యవోలు-కొణికి, వసంతవాడ, ఏలూరు-గుడివాడ రహదారులు ముంపులోనే ఉన్నాయి. గుడివాకలంక, కోమటిలంక గ్రామాలకు రాకపోకలు పునరుద్దరణ కాలేదు. గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక, కొక్కిరాయిలంక, పైడిచింతపాడు గ్రామాల ప్రజలు చెట్టున్నపాడు, ఆగడాలలంక, గుండుగొలను మీదుగా చుట్టుతిరిగి ఏలూరుకు రాకపోకలు సాగిస్తున్నారు. కొల్లేరులో చేపల వేట నిలిపివేయడంతో మత్స్యకారుల పరిస్థితి దయనీయంగా మారింది. కొల్లేరు గ్రామాల్లోని చేపల చెరువుల్లోకి వరద చేరడంతో ఆక్వా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పెదపాడు-కుదరవల్లి ఆర్అండ్‌బిరహదారిపై పలుచోట్ల వరద ప్రవహిస్తుండటంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. కాలువ తవ్వాలికొసనం ఏసుబాబు, కడిమికుంట, పెదపాడు మండలం మా మండలంలో పది రోజులుగా 300 ఎకరాలు నీటిలోనే ఉంది. 70 రోజుల్లో రెండుసార్లు పురుగు మందులు వేశాం. ఎకరానికి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టాం. పంట చేతికొచ్చే సమయంలో మొత్తం నీళ్ల పాలైంది. మా ప్రాంతంలో ఆరు కిలోమీటర్ల మేర కాలువ తవ్వితే గ్రామంతోపాటు పొలాలను సైతం ముంపు బారి నుంచి తప్పించొచ్చు. దీనిపై గత అయిదేళ్లలో స్పందన కార్యక్రమంలో అనేక ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. నేను ఎనిమిది ఎకరాలు కౌలుకు తీసుకుని ఊడ్చితే మొత్తం నీట మునిగింది.

# గుడ్లవల్లేరులో ఏచూరికి నివాళి



**గుడ్లవల్లేరు, విశ్వంవాయిస్ న్యూస్ :** సీతారాం ఏచూరికి గుడ్లవల్లేరులో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘన నివాళులర్పించారు. గుడ్లవల్లేరు మండలంలోని వివిధ గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పిడుగు దేవసహాయం సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాండల భాద్యులు బి.వీశ్రీనివాసరావు, ఎమ్.జయలక్ష్మి, కెవిపిఎస్ మాజీ నాయకులు వారా పాపారావు, పలగని వెంకటేశ్వరరావు, జంగం మోహనరావు పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పంచాయితీ యూనియన్ నాయకురాలు చిరుగుపల్లె సత్తెమ్మ పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు జందుల వసుంధర, పి.సువర్ణ,చంద్రకళ, వి.నాగమణి, వి.రజని,ఏ.రాణి సిపిఎం నాయకులు బివి శ్రీనివాసరావు, పి.దేవసహాయం, సిఐటియు మండల అధ్యక్షురాలు ఎమ్.జయలక్ష్మి పాల్గొన్నారు. వడ్లమాన్నాడు హరిజన వాడ అంబేత్కర్ సెంటర్ లో ఏచూరి చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంగంఊ మండల కార్యదర్శి కటికల యాకోబు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భాద్యులు బీవీశ్రీనివాసరావు కటికల నాగరాజు, జంగం జార్జి, కాటూరి వంశీ, జంగం చంటి కారే శ్రీనివాసరావు, కటికల పౌల్, పరిసిపోగు సంతోష్ కటికల నాగబాబు, కటికల రాజశేఖర్ మాచవరపు మనోజ్ పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాలో వైసీపీకి బిగ్ షాక్

పసుపు జెండా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారందరిని లోకేష్ సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు. వైసీపీ సిద్ధాంతాలు, విధానాలు నచ్చక వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని నారా లోకేశ్ తెలిపారు. సమిష్టిగా పని చేసి జగ్గయ్య పేట మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఇక జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సైతం పార్టీని వీడుతారనే జోరుగా ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల్లో తనతో పాటు పార్టీ కూడా ఓడిపోవడంతో ఆయన రాజకీయంగా సైలెంట్ అయ్యారు. పార్టీ కార్యక్రమాలకు సైతం సామినేని దూరంగా ఉంటున్నారు. ఈక్రమంలోనే ఆయన వైసీపీకి గుడ్ బై చెప్పబోతున్నారనే సమాచారం అందుతోంది. ఆయన ఇప్పుడు పార్టీకి గుడ్ బై చెప్పాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చిరంజీవి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉండడంతో జనసేనలో చేరతారని ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సైతం పార్టీని వీడటానికి సిద్దమయ్యారని తెలుస్తోంది. ఆయన ఒంగొలు నియోజకవర్గ కార్పోరేటర్లు,ప్రజా ప్రతినిధులతో సమావేశం అయ్యారు. త్వరలోనే బాలినేని శ్రీనివాసరెడ్డి తన రాజీకయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేయనున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. బాలినేని సైతం జనసేనలోనే చేరుతారనే ప్రచారం సాగుతోంది.

## ఎడిటర్ వాయిస్

# వైరస్ పీచమణచాలి

ఆఫ్రికా ఖండాన్ని భయపెడుతున్న మంకీపాక్స్ కేసులు మనదేశంలోనూ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు యువకుల్లో అనుమానిత లక్షణాలు కనపడడంతో- వారిని ఢిల్లీ జయప్రకాశ్ నారాయణన్ ఆసుపత్రిలో ఐసోలేషన్‌లో ఉంచి, పరీక్షలు నిర్వహించారు. ఇద్దరికీ మంకీపాక్స్ వైరస్ సోకినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ సోమవారం ప్రకటించింది. 2022 జులై నుంచి ఇప్పటివరకూ మనదేశంలో 30 మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయని, వాటి వలె తాజా కేసులూ ఉన్నాయని, భయపడాల్సిన అవసరం లేదని పేర్కొంది. అదే సందర్భంలో రాష్ట్రాలన్నీ అప్రమత్తంగా ఉండాలని, విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల్లో ఈ వైరస్ లక్షణాలు కనిపిస్తే ఐసోలేషన్‌లో ఉంచి, వైద్య పరీక్షలు జరపాలని సూచించింది. ఆఫ్రికా దేశాల్లో, ముఖ్యంగా డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో మంకీపాక్స్ కేసులు పెద్దసంఖ్యలో నమోదవుతున్నాయి. పదిహేను నెలల క్రితమే కేసులు నమోదు కాగా, ఇది అంతగా ఆందోళన చెందాల్సిన విషయం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) పేర్కొంది. ఆ తరువాత కూడా కేసులు పెరగడంతోనూ, అనేక దేశాల్లోకి వైరస్ వ్యాప్తి చెందడంతోనూ ఆరోగ్య అత్యయిక పరిస్థితిని ప్రకటించింది. విమానాశ్రయాల్లో తనిఖీలను కట్టుదిట్టం చేయాలని, ఏ కొద్దిపాటి లక్షణాలు కనిపించినా రోగులను ఐసోలేషన్‌లో ఉంచి, చికిత్స అందించాలని అన్ని దేశాలకూ మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం 116కు పైగా దేశాల్లో 16 వేల మంది మంకీపాక్స్ బాధితులు ఉన్నట్టు డబ్ల్యుహెచ్ఒ తెలిపింది. ఇది కోవిడ్ అంత వేగంగా వ్యాపించే వ్యాధి కానప్పటికీ- అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని హెచ్చరిస్తోంది. 1956లో తొలిసారి కోతుల్లో ఈ వ్యాధిని కనుగొన్నందున దీనికి మంకీపాక్స్ అని పేరు. 1970లో కాంగోలోనే ఓ వ్యక్తికి సోకింది. వైరస్ సోకిన 5 నుంచి 21 రోజుల్లో జ్వరం, చర్మం మీద దద్దుర్లు, కండరాల నొప్పి, గాయాలవ్వడం, చలి, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కాంగోలో ఇప్పుడు ఉనికిలో ఉన్న వైరస్ క్లాడ్ 1 టైపు అని, ఇది తన జన్యు ఉత్పరివర్తన లక్షణాలను మార్చుకొని తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తోందని గుర్తించారు. లైంగిక సంపర్కం ద్వారానే ఈ వైరస్ సోకుతుందని ఇప్పటివరకూ ఉన్న అవగాహన కాగా, కొత్త వేరియంట్ వైరస్ రోగికి దగ్గరగా ఉన్నా, ముట్టుకున్నా వ్యాప్తి చెందుతున్నట్టు తాజాగా గమనించారు. ఈ పరిస్థితుల్లోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ మెడికల్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ఇలాంటి సాంక్రమిత వ్యాధులు చుట్టుముడుతున్నప్పుడు అవి ఎక్కడ, ఏ పరిస్థితుల్లో తలెత్తినప్పటికీ అంతర్జాతీయ సమాజం మొత్తం బాధ్యతాయుతంగా స్పందించాలి. దేశాలకు సరిహద్దులు ఉంటాయి కానీ, వైరస్‌ల వ్యాప్తికి ఏ అడ్డంకులూ ఉండవు. కోవిడ్ కాలంలో ఈ వైపరీత్య వ్యాప్తి ఎంత వేగంగా జరుగుతుందో ప్రపంచం ప్రత్యక్షంగా అనుభవించింది. ఎయిడ్స్, ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ఎక్కడో పుట్టి, ఇప్పుడు ప్రపంచమంతటా తిష్ట వేశాయి. ఎవరి భద్రత వారే చూసుకుంటాం అంటే అది కుదిరే పని కాదు. అందుకనే కొత్త కొత్త వ్యాధులు కోరలు చాస్తున్నప్పుడే వాటి నియంత్రణకు, నిర్మూలనకూ చిత్తశుద్ధితో పూనుకోవాలి. ఇప్పుడు కాంగోలో కోటికి పైగా టీకా డోసులు అవసరం కాగా, 3 లక్షల డోసులు కూడా అందుబాట్లో లేవు. ఆకలిదప్పులతో అల్లాడిపోయే ఆ దేశం సొంతంగా టీకాలను సమకూర్చుకోవడం జరగని పని. టీకాలు అందిస్తామని అమెరికా, ఐరోపా దేశాలు మాట వరసకు చెప్పినా, ఆచరణలో ఇంతవరకూ చేసింది శూన్యం. లాభాలే పరమార్థంగా భావించే బహుళ జాతి మందుల కంపెనీలు రాబందుల్లా వేచి చూస్తున్నాయి తప్ప- ఆదిలోనే పరిస్థితిని అదుపు చేయటానికి ముందుకు రావటం లేదు. స్వలాభాలే పరమార్థంగా ఉన్న సంపన్న దేశాలూ, కార్పొరేటు కంపెనీలూ ఆధునిక ఆవిష్కరణలపై ఆధిపత్యం పొందుతాయి చేస్తాయి తప్ప వాటిని మానవాళి మేలు కోసం ఉపయోగించవు. పైగా వాటి మితిమీరిన ధనాకాంక్ష వైపరీత్యాల వ్యాప్తికీ, వ్యాధుల ఉధృతికి కారణమవుతుంది. ఆధునిక సామాజిక చైతన్యానికి, నాగరిక వికాసానికి రోగాలూ, వైపరీత్యాలూ లేని ప్రపంచం ఒక ఆదర్శవంతమైన ఆనవాలు. ఎక్కడ వ్యాధులు విస్తరిస్తున్నా అక్కడికి ఎల్లలెరగని ఆధునిక వైద్య పరిజ్ఞానం, మానవతా సహాయం వెల్లువెత్తాలి. ఆదిలోనే ప్రాణాంతక వైరస్‌ల పీచమణచాలి. అప్పుడే ప్రపంచ ఆరోగ్యానికి పరిపూర్ణమైన రక్ష!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# రణం - పర్యావరణం



**ఫిబ్రవరి 2022లో ప్రారంభమైన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ఒక కొలిక్కి రాలేదు. అలాగే అక్టోబరు 2023 నుండి పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధాల్లో అన్ని పక్షాలకు చెందిన సైనికులు, ఇతర సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున సామాన్య ప్రజానీకం ప్రాణాలు కోల్పోతున్నారు. ఓ వైపు ఊచకోత ఈ విధంగా సాగుతూంటే మరోవైపు యుద్ధాల్లో వాడే మందుగుండు సామగ్రి, బాంబులూ, వేలాది యుద్ధ ట్యాంకులు, విమానాలూ వదిలే కాలుష్యం తదితరాల వలన పెద్ద ఎత్తున పర్యావరణ విధ్వంసం జరుగుతోందని, పర్యావరణానికి వాటిల్లుతున్న ఇటువంటి ముప్పు వలన నేటి తరమే కాక రాబోయే తరాలు కూడా పలు ఇబ్బందులు పడ్తాయనీ, ఈ నష్టాన్ని పూడ్చడం చాలా కష్టమని పర్యావరణ పరిరక్షణ కోసం పరితపించే మేధావులూ, సంస్థలూ గగ్గోలు పెడ్తున్నాయి.**

ఒక జాతి మొత్తాన్నీ నిర్మూలించేందుకు సాగుతున్న నరమేధాన్ని "జినోసైడ్" అంటున్నారు. ఈ విధంగా యుద్ధాల ద్వారా, మానవ చర్యల వలన జరిగే పర్యావరణ విధ్వంసాన్ని "ఎకోసైడ్" అంటున్నారు. ఇటీవల జరుగుతున్న రెండు యుద్ధాలూ అటువంటి 'ఎకోసైడ్'కి దారితీసే ప్రమాదం ఉందనీ మళ్ళీ ఆ ప్రాంతాల్లో పర్యావరణాన్ని సాధారణ స్థితికి తీసుకొని రావడం దాదాపు అసాధ్యమనీ, ఒకవేళ ప్రయత్నించినా అందుకు కొన్ని దశాబ్దాలు పడ్తుందనీ పర్యావరణ వేత్తలు మొత్తు కుంటున్నారు.

**ఆరోగ్యంపై ప్రభావం :** పెద్ద ఎత్తున జరిపే బాంబు పేలుళ్ల వలన అనేక కట్టడాలు కుప్ప కూలడమే కాక పేలుళ్ళ ద్వారా వెలువడే విషపూరిత వాయువులూ, రసాయనాలు వగైరా పర్యావరణంలో కలిసిపోవడం వలన ప్రజల ఆరోగ్యం నాశనమవుతోంది. ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం కల్గించే మొదటి పదిట్లో లెడ్ కూడా ఒకటని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) తన నివేదికలో తెలియచేసింది. ఎక్కువ మోతాదుల్లో లెడ్ ప్రభావానికి గురైతే అది మనిషి కేంద్ర నాడీ వ్యవస్థ మీద పడి కోమా లోకి వెళ్ళే ప్రమాదముంది. అంతేకాక మరణానికి కూడా దారితీస్తుంది. పిల్లల మెదడు ఎదుగుదల సరిగ్గా జరగకపోవడం వల్ల వాళ్ళలో ప్రవర్తనా లోపాలు, గ్రహణశక్తి క్షీణించి పిచ్చివారుగా కూడా మారే ప్రమాదముందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. లెడ్ గుండె, కిడ్నీలు, మహిళల సంతానోత్పత్తి మీద అత్యంత దారుణమైన ప్రభావం కల్గిస్తుంది. యుద్ధ పేలుళ్ళలో వెలువడే పాదరసం మానవుని అన్ని అవయవాలను దెబ్బ తీస్తుంది. కాళ్ళు, చేతులు పడిపోయి, కంటి చూపు కోల్పోయి వినికిడి లోపం కల్గించే ఒక వింత న్యూరలాజికల్ వ్యాధి 'మినమాటా' సోకి నెల రోజుల్లోనే మరణానికి దారితీస్తుంది. చేతులు, కాళ్ళు గులాబీ రంగులోకి మారడం, చర్మం పొలుసులుగా ఊడిపోయే మరొక అరుదైన వ్యాధి 'పింక్ డిసీజ్'కు కూడా లోనవడం పాదరసం దుష్ప్రభావాలు. మందుగుండు సామగ్రిలో తరచుగా వాడే రేడియోధార్మిక పదార్థమైన యురేనియం పీల్చడం వలన కిడ్నీలు, మెదడు, గుండె తదితరాలు దెబ్బతింటాయి. రేడియో ధార్మిక పదార్థాలు కొన్ని వందల సంవత్సరాలు పర్యావరణంలోనే ఉండి కొన్ని తరాలకు ఇటువంటి ఆరోగ్య సమస్యలను తెచ్చిపెడ్తునే ఉంటాయి. కేన్సర్ కారక పేలుడు పదార్థాలు పర్యావరణంలో కలవడం వలన అవి పీల్చిన మానవులకు దుష్ప్రభావాలు కలుగుతాయి. ఇంతేకాక బాంబు దాడుల్లో కాళ్ళు, చేతులూ, ఇతర అవయవాలు కోల్పోయి శాశ్వత వికలాంగులుగా మారినవారు వేల సంఖ్యలో ఉన్నారు. తమ వారిని కోల్పోయి నిరంతరం రోదిస్తూ, వారినే తలుచుకొంటూ మానసిక వికలాంగులుగా మారిన వారు కూడా ఉన్నారు. పారిశుధ్య వ్యవస్థ ధ్వంసం కావడంతో కలరా, విరేచనాలు, మలేరియా తదితర వ్యాధుల తోపాటు తరచూ జ్వరాలు, తట్టు, మెదడువాపు వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. ఆసుపత్రుల మీద కూడ దాడులు జరగడంతో సమయానికి వైద్య సౌకర్యాలు అందక వేలాది మంది మరణిస్తున్నారు. ఇవేకాక యుద్ధం ఇంకా తీవ్రతరమైతే రసాయనిక ఆయుధాలు ప్రయోగిస్తారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**పాలస్తీనా పరిస్థితి :** ఒక్క అక్టోబరు 2023 లోనే 25,000 టన్నుల బాంబులను గాజా మీద వేయడం వలన 2,81,000 టన్నుల గ్రీన్ హౌస్ వాయువులు వెలువడ్డాయని అంచనా. ఇది 1,50,000 టన్నుల బొగ్గును మండించడంతో సమానం. అమెరికా 10,000 టన్నుల మిలిటరీ సామగ్రిని ఇజ్రాయిల్‌కి విమానాలలో తరలించడం వలన 50 మిలియన్ లీటర్ల విమాన ఇంధనం మండి 1,33,000 టన్నుల కార్బన్ డయాక్సైడ్ వెలువడించని లాన్కస్టర్ యూనివర్సిటీ తెలిపింది. పౌర ఆవాసాలను బాంబులతో కూల్చివేయడంతో భవనాల శిథిలాలు గాజా స్ట్రిప్ పొడవునా 41 కిలోమీటర్ల మేర 140 ప్రాంతాల్లో గుట్టలు గుట్టలుగా పోగుపడి ఉన్నాయని ఉపగ్రహ ఛాయాచిత్రాలు చూపుతున్నాయని ఐక్యరాజ్య సమితికి చెందిన సంస్థ ప్రతినిధి లూయిస్ వాటోరిడ్జ్ పేర్కొన్నారు. పూర్తిగా పేలని బాంబులతో, గుర్తించని మానవ, జంతు కళేబరాలతో, బాంబులు వదిలిన కాలుష్యంతో ఈ శిథిలాలు నిండి ఉంటాయని చెప్తున్నారు. ఏప్రిల్ 2024 నాటికి 37 మిలియన్ టన్నుల శిథిలాలు పేరుకొని పోయాయని ఐక్యరాజ్య సమితికి చెందిన 'మైన్ యాక్షన్ సర్వీస్' పూర్వ అధినేత లోధిమార్ పేర్కొన్నారు. 3,30,000 టన్నుల అత్యంత ప్రమాదకరమైన, దుర్గంధపూరితమైన సాలిడ్ వేస్ట్ గాజా ప్రాంతంలో జూన్ 2024 నాటికి పడి ఉన్నదని కూడా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. కాలుష్య కారకాలు మానవుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు కల్గించే ఆస్బెస్టాస్, ఇతర భారీ లోహాలను నిరంతరం వెదజల్లే ఈ శిథిలాలను తొలగించాలంటే కనీసం 14 సంవత్సరాలు పడుతుందని కూడా తెలుస్తోంది. పర్యావరణానికి సంబంధించిన అన్ని అంశాలూ అంటే గాలి, నీరు, భూమి, ఆకాశమూ ఇలా అన్నీ పాలస్తీనాలో కలుషితం అయ్యాయని, ధ్వంసం చేయబడ్డాయని పాలస్తీనియన్ ఎన్విరాన్మెంటల్ ఎన్జీవో నెట్‌వర్క్ వాపోయింది. 2023 అక్టోబరు 7వ తేదీకి ముందు గాజా లోని 47 శాతం భూమి (170 చదరపు కిలోమీటర్ల మేర) వ్యవసాయ భూములు పండ్ల తోటలతో విస్తరించి ఉంటే ఫిబ్రవరి 2024 నాటికి అది 65 చదరపు కిలోమీటర్లకు తగ్గిపోయింది. యుద్ధ ట్యాంకులు ఇతర వాహనాలతో పంటలను తొక్కించి, చెట్లను పెకిలించివేశారు. గాజాలోని సగం వ్యవసాయ భూమి నాశనమై ఎందుకూ పనికి రాకుండా పోయిందని రాయిటర్స్ వార్తా సంస్థ రిపోర్టు చేసింది. ఇళ్ళు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో శిబిరాల్లో తల దాచుకుంటున్న వారికి వంట గ్యాస్, మౌలిక సదుపాయాలు సరిగ్గా అందకపోవడంతో%% కూల్చివేసిన చెట్లను వంట చెరకుగా వాడుకుంటున్న దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. వ్యవసాయ పంటలపై చేసిన దాడులు, ప్రజానీకం పెద్ద ఎత్తున తాత్కాలిక శిబిరాలకు తరలి వెళ్ళడం వలన వారికి సరైన ఆహారం దొరకకపోవడంతో ఆకలి చావులు సంభవిస్తున్నాయని, పాలస్తీనా ఉత్తర ప్రాంతంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ యుద్ధం ఇలానే కొనసాగితే సెప్టెంబరు 2024 నాటికల్లా 21 లక్షల మందికి ఆహారం అందక ఆకలితో అలమటిస్తారని ఐక్యరాజ్య సమితి నివేదిక తెలియజేసింది. గాజాలోని 44 శాతం గ్యాసు, నీరు, పారిశుధ్య సదుపాయాలు యుద్ధం మొదలైన మొదటి మూడు నెలల్లోనే ధ్వంసం అయ్యాయి. 130000 క్యూబిక్ మీటర్ల శుద్ధి చేయని మురుగునీరు ప్రతిరోజూ మధ్యధరా సముద్రంలో కలుస్తూ దాన్ని కాలుష్య కాసారంగా మారుస్తోంది. ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం ప్రకారం సముద్రపు నీటిని మంచినీటిగా మార్చే వ్యవస్థ, మురుగునీటిని శుద్ధి చేసే వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యాయి. గాజాలోని 80 శాతం కుటుంబాలకు మంచినీరు అందక కలుషిత నీరే దిక్కవడం వలన అవి తాగి రోగాల బారిన పడుతున్నారని ఐక్యరాజ్యసమితి ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలియజేశారు. హెపటైటిస్ ఎ, నీళ్ళ విరేచనాల కేసులు పెరుగుతూనే ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. నరమేధం (జినోసైడ్), యుద్ధ నేరాలతో పాటు పర్యావరణ హననాన్ని (ఎకోసైడ్)ని కూడా తీవ్రమైన నేరంగా పరిగణించాలని 'స్టాప్ ఎకోసైడ్ ఫౌండేషన్' వంటి సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. మేధావులు, పర్యావరణ ప్రేమికులు, శాంతి కాముకులు చేసే ఈ కృషికి అంతర్జాతీయ సమాజం మద్దతు పలకాలి.

# ఆపదలో ఆంధ్రప్రదేశ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రం పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. బుడమేరు, కృష్ణా వరదలతో బెజవాడలో పౌర జీవనం తీవ్రంగా దెబ్బతినగా, ఆ కష్టం తీరక ముందే రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రను దారుణంగా దెబ్బతీశాయి. ఏజెన్సీ ప్రాంతంలో వందలాది గ్రామాలకు రాకపోకలు కూడా ఆగిపోయాయి. బెజవాడలో పలు ప్రాంతాల్లో నిలిచిన వరద నీటికి లక్షలాది మంది నిర్వాసితులు కాగా అపార ధన నష్టం వాటిల్లింది. వారి సహాయక చర్యల్లో ప్రభుత్వం తలమునకలుగా ఉండాల్సి వచ్చింది. గండ్లు పూడ్చడానికి సైన్యం సహాయం సైతం తీసుకోవాల్సి వచ్చింది. ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా చెరువులూ, వాగులూ పొంగి పొర్లుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాలూ దెబ్బతిన్నాయి. పంటల నష్టం అపారం. ఖరీఫ్ దెబ్బతినగా రైతులకూ, రైతు కూలీలకు దిక్కుతోచని స్థితి. తక్షణ పరిస్థితిని, దీర్ఘ కాలిక ప్రభావాన్ని అంచనా వేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఉపశమన కార్యక్రమాలు, చేయూత ప్రణాళికల్ని అమలు చేయాల్సి ఉంది. దెబ్బతిన్న మౌలిక వసతుల్ని బాగు చెయ్యడం, చిట్టచివరి వ్యక్తికి కూడా సాయం అందేలా చూడడం, జనజీవనం, ఉపాధి కార్యక్రమాలు తిరిగి మామూలు పరిస్థితికి వచ్చేలా తోడ్పాటు అందించాలి. వీటన్నిటికీ నిధులు అవసరం. కావున కేంద్రం జాగు చెయ్యక అదనపు నిధుల్ని అందించాలి. ఆపద తీవ్రత దృష్ట్యా జాతీయ విపత్తుగా ప్రకటించి మొదటి విడత నిధుల్ని వెంటనే అందించాలి. జరిగిన నష్టంతో పాటు, వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రభుత్వ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పని చేయాల్సి ఉంది. కరోనా తర్వాత రాష్ట్రం ఎదుర్కొంటున్న అతి పెద్ద విపత్తు ఇదే.

### ఎన్‌డిఏ నాయకుల చొరవతో
# రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన మెగా కంపెనీ



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం నుండి సీతానగరం వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులకు ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉంది. గతంలో నాయకుల చొరవతో రోడ్డుకు మరమ్మత్తులు చేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడంతో రోడ్డు పాడై గోతులు ఏర్పడి ప్రయాణం నరకంగా తయారయింది. రోడ్డు సరిగా లేక సమయానికి బస్సు రాక ప్రయాణికులు స్కూల్ పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. బస్సు ప్రయాణం కూడా చాలా ఇబ్బందిగా తయారైంది. ఎన్డీఏ నాయకుల చొరవతో మరొకసారి మెగా కంపెనీ రోడ్డును రిపేరు చేస్తున్నారు. ప్రయాణికులు వాహనదారులు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేను సైతం వరద బాధితులకు వయసుకు మించి ఆర్థిక సాయం



**రాజోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** మల్కిపురం భాష్యం పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న తాడి రోహన్ వెస్లీ అనే విద్యార్థి విజయవాడ వరద బాధితులకు తన వంతుగా అండగా నిలిచాడు.తల్లితండ్రులు నేర్పించిన సేవ సంకల్పంతో ఆపదలో వున్న వారిని తనవంతు సాయంగా నిలవాలని ఈ మేరకు రోహన్ పరిచయస్తుల వద్ద నుండి విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.7,000 లను సేకరించాడు. ఈమొత్తాన్ని స్కూల్ ప్రిన్సిపల్ వాసం శెట్టి వెంకటేశ్వరరావుకు గురువారం నాడు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్,స్కూల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్న వయసులో ఇలాంటి ఆలోచనలు రావడం చాలా అరుదుగా ఉంటాయి అని ఈసందర్భంగా విద్యార్థి రోహన్ ను అభినందించారు.


# పూజ సమయంలో నువ్వుల నూనెతో దీపం వెలిగించడం వెనుక ఉన్న శాస్త్రీయ కోణం

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం నువ్వుల నూనె దీపం వెలిగిస్తే గ్రహ దోషాలు తొలగిపోతాయి. పూజ సమయంలో దీపం వెలిగించడం కూడా ముఖ్యమైనదిగా భావిస్తారు. దీపం లేకుండా, పూజ అసంపూర్తిగా భావించి, భగవంతుని ముందు నెయ్యి లేదా నూనెతో దీపం వెలిగించడం ద్వారా పూజ పూర్తవుతుంది. వివిధ నూనె దీపాలను వెలిగించడం హిందూ మతంలో దాని సొంత ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఆవనూనె కంటే నువ్వుల నూనెతో దీపం వెలిగించడం చాలా శుభప్రదంగా భావిస్తారు.

పూజ సమయంలో నువ్వుల నూనెతో దీపం వెలిగించడం వెనుక ఉన్న శాస్త్రీయ కోణం ఏమిటో తెలుసా..

హిందూ మతంలో పూజకు, దీపానికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ దీపాన్ని ఆవు నెయ్యి, నువ్వుల నూనె, మల్లి నూనె, ఆవ నూనె వంటి వివిధ రకాలుగా వెలిగిస్తారు. అయితే నువ్వుల నూనెతో దీపం వెలిగించడం హిందూ మతంలో ఒక పురాతన, పవిత్రమైన సంప్రదాయం. నువ్వుల నూనె దీపం వెలిగించడం వల్ల పర్యావరణం శుద్ధి అవుతుందని, ప్రతికూల శక్తి తొలగిపోతుందని నమ్మకం.

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం నువ్వుల నూనె దీపం వెలిగిస్తే గ్రహ దోషాలు తొలగిపోతాయి. పూజ సమయంలో దీపం వెలిగించడం కూడా ముఖ్యమైనదిగా భావిస్తారు. దీపం లేకుండా, పూజ అసంపూర్తిగా భావించి, భగవంతుని ముందు నెయ్యి లేదా నూనెతో దీపం వెలిగించడం ద్వారా పూజ పూర్తవుతుంది. వివిధ నూనె దీపాలను వెలిగించడం హిందూ మతంలో దాని సొంత ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఆవనూనె కంటే నువ్వుల నూనెతో దీపం వెలిగించడం చాలా శుభప్రదంగా భావిస్తారు. ఈ నూనె దీపాన్ని వెలిగించడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందుతారు. నువ్వుల నూనెతో దీపాన్ని వెలిగించడం వల్ల వాతావరణంలో ఉన్న ప్రతికూలత తొలగిపోతుంది. తద్వారా పర్యావరణం స్వచ్ఛంగా ఉంటుంది. దీని ద్వారా సాధకుడికి మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. అంతేకాదు ప్రధాన ద్వారం వద్ద నువ్వుల నూనె దీపం వెలిగించడం ద్వారా లక్ష్మీ దేవి ప్రసన్నురాలై భక్తుడిని కరుణిస్తుంది. అంతేకాదు ప్రతికూల శక్తి కూడా ఇంట్లోకి ప్రవేశించదు. పురాణ గ్రంథాల ప్రకారం నువ్వుల నూనె చాలా శక్తివంతమైనదిగా




పరిగణించబడుతుంది. పూజ సమయంలో నువ్వుల నూనెతో దీపం వెలిగించడం వలన సంతోషం నెలకొంటుంది. అంతేకాదు ఈ నువ్వుల నూనె ప్రత్యేక ప్రాముఖ్యత శనిశ్వరుడికి జోడించబడింది. శనిశ్వరుని కోపాన్ని శాంతపరచడంలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుందని నమ్ముతారు. నువ్వుల నూనె దీపాన్ని వెలిగించడం వలన జాతకంలో సూర్యుని స్థానం బలపడుతుంది. అంతేకాదు వృత్తి, ఉద్యోగ, వ్యాపార రంగంలో పురోగతికి అవకాశాలను సృష్టిస్తుంది. జాతకంలో చంద్రుని స్థానాన్ని బలపరుస్తుంది. గ్రహ దోషాలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించండి : నువ్వుల నూనె దీపం వెలిగించేటపుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఉదాహరణకు నువ్వుల నూనె దీపం వెలిగించడానికి ఎరుపు దారంతో చేసిన ఒత్తి ఉత్తమంగా పరిగణించబడుతుంది. దేవతలకు ఎడమ వైపున నువ్వుల నూనె దీపం వెలిగించాలి. అలాగే పూజ మధ్యలో దీపం ఆరిపోకూడదు. ఇలా పూజ మధ్యలో దీపం గనుమైతే పూజ పూర్తి ఫలితం దక్కదు.

**నువ్వుల నూనె ప్రాముఖ్యత :** జ్యోతిష్య శాస్త్రం ప్రకారం నువ్వుల నూనెతో దీపం వలన వాతావరణంలో సువాసన వ్యాపిస్తుంది. ఇది మనస్సును ప్రశాంతపరుస్తుంది. ప్రతికూల శక్తిని తొలగిస్తుంది. నువ్వుల నూనె దీపం వెలిగించడం వల్ల శని దోషం, రాహు-కేతు దోషాలు మొదలైన గ్రహ దోషాలు తొలగిపోతాయి. నువ్వుల నూనెను దేవతలకు నైవేద్యంగా సమర్పించడం ద్వారా వారు ప్రసన్నులై భక్తులపై తమ దీవెనలు కురిపిస్తారు.

## వైభవంగా శ్రీ సిద్ధి లక్ష్మీ
# అమ్మవారి కుంకుమార్చన

**అశేషంగా హాజరైన మహిళలు**







**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక నాళం బీమరాజు వీధిలోని శ్రీ సిద్ధి లక్ష్మీ గణపతి ఆలయం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శుక్రవారం డాల్డా మురళి, లలిత దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి లక్ష్మీ అమ్మవారి కుంకుమార్చన వైభవంగా జరిగింది. సుమారు 3000 మంది మహిళలు ఈ కుంకుమార్చన వేడుకకు హాజరై అమ్మ వారికి పసుపు, కుంకుమ, శ్రీ కూర్మా బొమ్మ (తాబేలు)లతో ప్రత్యేక పూజలు చేశారు. కాగా 14వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు, సాయంత్రం 6 గంటలకు పంచామృత అభిషేకం, 15వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉంజల్ సేవ, 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గణేష్ ఊరేగింపు నిమజ్జనం ఉంటాయన్నారు. 22వ తేదీన భక్తులకు భారీ అన్న సమారాధన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాటూరి రంగారావు, శెట్టి జగదీష్, మాటూరి సిద్ధు, మద్ది నారాయణరావు, నల్లం ఆనంద్, బ్రింగ్మళ్ల నారాయణ, డాల్డా మురళి, కొత్త రాజేష్, మోతమరి లలిత, కొపర్తి మురళి, పింకేష్ సోహాన్, పెద్దమర్ల బద్రి, నిమ్మలపూడి గోవింద్, ఈఓ, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం









**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతి సంవత్సరం సెప్టెంబర్ రెండో శనివారం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం పాటిస్తారు. ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం గాయాలను నివారించడంలో మరియు ప్రాణాలను కాపాడడం లో ప్రథమ చికిత్స యొక్క ప్రాముఖ్యత ను ప్రోత్సహించడానికి ఈ దినాన్ని ను ఏర్పాటు చేసారు. ఈ శుక్రవారం 2000 లో ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రెసెంట్ సొసైటీస్ (ఐఎఫ్ఎస్సి) మొట్టమొదటి సారిగా పాటించింది. దీని ప్రకారం ప్రథమ చికిత్స అనేది మానవతాచర్య, ఇది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి, కుల మత జాతి వివక్ష లేకుండా జీవితాలను రక్షించడం లో సహాయపడే ప్రథమ చికిత్స కోసం వాలంటీర్స్ మరియు కమ్యూనిటీలు ప్రాథమిక ప్రథమ చికత్స నైపుణ్యాల ను నేర్చుకోవాలని ఐఎఫ్ఎస్సి కోరింది. ఏదైనా యాక్సిడెంట్ లలో గాయపడుతున్న వారికి సకాలంలో వైద్య సహాయం అందకపోవడం వలన ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఎంతో మంది ప్రాణాపాయ పరిస్థితి లలో వెల్లడం జరుగుతుంది. ఇటువంటి అత్యవసర సమయాల్లో నిపుణులు కోసం వేచి ఉన్న సమయంలో ప్రథమ చికిత్స యొక్క జ్ఞానంతో సంరక్షణ అందించడం ద్వారా గాయాలను తగ్గించడం లో మరణాలు సంభవించకుండా కాపాడడంలో సహాయపడడం జరుగుతుంది. జెనీవా కు చెందిన స్విస్ వ్యాపార వేత్త హెన్రీ డునాంట్ 24జూన్ 1959న సోల్ఫోరినో యుద్ధం తర్వాత భయంకరమైన బాధలను చూసి గాయపడిన సైనికులకు సంరక్షణ అందించడానికి రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడయ్యాడు. 2008లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం అందించే గ్రామీణ వైద్యులను కమ్యూనిటీ పారామెడిక్స్ గా గుర్తించి వీరి సేవలను పల్లెల్లో అత్యవసర పరిస్థితుల్లో రోగిని ఆసుపత్రికి తరలించే లోపు తక్షణమే ప్రథమ చికిత్స అందించి వారి ప్రాణాలను, లేదా అంగవైకల్యం నుండి కాపాడుటకు ఆరోగ్య సహాయకులు గా ఉపయోగించుకొనుటకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో ప్రమాదం జరిగిన సమయంలో ప్రథమ చికిత్స అందించే వ్యక్తి ఏవిధమైన సూచనలు తీసుకోవాలి ఏవిధమైన సంరక్షణ అందించాలి, ఒక వేళ ఎవరైనా ఊపిరి ఆడక పడిపోయి వుంటే వెంటనే సీపీఆర్ ఎలా చేయాలి, ఎముకలు విరిగిన వ్యక్తికి రక్తస్రావం ఎక్కువగా అవుతున్న సమయంలో, పాముకాటుకు గురైన వ్యక్తి కి ఏవిధమైన ప్రథమ చికిత్స అందించాలో కమ్యూనిటీ పారామెడిక్స్ శిక్షణ లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రథమ చికిత్సనే వృత్తిగా, దైవంగా, జీవనంగా భావిస్తున్న మన మందరం ప్రాథమికంగా అందించే ప్రథమ చికిత్స ద్వారా అత్యవసర సమయాల్లో అందించే సేవలతో ప్రాణదాతలు కావాలని ఆశిస్తూన్నామని కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, బళ్ళా శ్రీనివాసరావు అన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించిన జనసేన నాయకులు
# 7వ వార్డు ఇంచార్జ్ పైడిమల్ల సతీష్

**టిడిపి నాయకులు ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ మారంపూడి సూరిబాబు ఉచితం మెడికల్ క్యాంప్ ప్రారంభం**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట 7వార్డ్ బాబుజి స్కూల్ వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. గత కొద్దిరోజులుగా ప్రజలకి విష జ్వరాల కారణంగా బాధపడుతున్న వారికి వార్డ్ ప్రజలకు పట్టణ ప్రభుత్వ సిబ్బంది హెల్త్ సెక్రటరీలు ఆశా వర్కర్లు వైద్య శిబిరంలో వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు వైద్యం అందించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ ఉదయం నుండి సాయంత్రం వరకు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులో వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు వైద్యం అందించడమే కాకుండా వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు అవసరమైతే రక్త పరీక్షలు వంటివి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఏడవ వార్డు ఇంచార్జ్ పైడిమల్ సతీష్, టిడిపి నాయకులు ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ మారంపూడి సూరిబాబు, పాల్గొని ప్రారంభించారు.

# దేశ సమగ్రాభివృద్ధికి ఆరు పథకాలకు ప్రధాని శ్రీకారం

## ఎంపీ పురందేశ్వరి కృషితో పలు సమస్యల పరిష్కారం

## అందుబాటులో లేరనే వార్తను ఖండిస్తున్నాం : అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత్ దేశాన్ని సాంకేతికంగా, ఆరోగ్య పరంగా ప్రపంచంలోనే అద్భుతంగ తీర్చిదిద్దాలని ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే కేంద్ర కేబినెట్ సమావేశంలో ప్రధాని మోదీ 6 పథకాలకు శ్రీకారం చుట్టారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఇది గొప్ప నిర్ణయమని ఆయన హర్షం వ్యక్తంచేస్తూ, ప్రధానికి ప్రజల తరపున ,బిజెపి తరపున కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక క్వారీ ఏరియాలోని జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొమ్ముల దత్తు, నాయకులు రేలంగి శ్రీదేవి, యెనుముల రంగబాబు, అడబాల రామకృష్ణ, కాలెపు సత్యసాయి రామ్, బూర రామచంద్రరావు తదితరులతో కల్సి శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆరు పథకాల్లో 70 సంవత్సరాలు దాటినవారికి ఉచిత ఆరోగ్య భీమా కల్పించడం ఒకటని అన్నారు. ఒకే కుటుంబంలో 70 సంవత్సరాలు వారు ఉంటే సమానంగా పంచుకునే అవకాశం కూడా ఉందని, దీనివలన దేశంలో 6 కోట్ల మంది వృద్ధులకు లబ్ధి చేకూరుతుందని ఆయన చెప్పారు. వాజపేయి హయాంలో గ్రామీణ రోడ్లకు పెద్దపీట వేసిన విషయాన్ని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి గుర్తుచేస్తూ, ప్రస్తుతం ప్రధాని మోదీ రహదారులకు 70,120కోట్లను కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ లో చేసిన నిర్ణయంతో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్యం తగ్గించడానికి జలవిద్యుత్ 25 మెగా వాట్స్ పైన ఉన్న ప్రాజెక్టులకు కి మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం 12వేలా 460కోట్ల రూపాయలను కేటాయించా రని, విద్యుత్ వాహనాలకు ప్రోత్సహాలు అందించడం కోసం 14వేల కోట్లు కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలిపారు. మిషన్ మౌసమ్ తో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం కోసం 2వేల కోట్ల రూపాయలతో నౌ కాస్ట్ పేరిట తక్షణ అంచనాతో ప్రజలను అప్రమత్తం చేయడానికి నిర్ణయించారని ఆయన చెప్పారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరవుతూ, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా నిత్యం ప్రజల మధ్య ఉంటున్న ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కృషితో పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా రాష్ట్రంలో సభ్యత్వాలు పర్యవేక్షిస్తూ, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల ఇంఛార్జిగా కూడా ఆమె భాద్యతలు నిర్వహిస్తున్నారనిఆయన గుర్తుచేసారు. అయితే ఎంపీ పురంధేశ్వరి అందుబాటులో ఉండటం లేదంటూ వస్తున్న వార్తలను, కథనాలను ఖండిస్తున్నానని ఆయన అన్నారు. కేవలం సమాచార లోపం తోనే ఇలాంటి కథనాలు వస్తున్నాయన్నారు. పొగాకు రైతుల సమస్య తీర్చడం, అల్లు రామలింగయ్య హోమియో కళాశాలకు 23 సీట్లు కేటాయించడం, రాజమండ్రి రైల్వే స్టేషన్ సంబంధించి 270 కోట్లు మంజూరు చేయించడం లాంటి కార్యక్రమాలు ఎంపీ పురందేశ్వరి చేస్తున్నారని ఆయన వివరించారు. సూపర్ ఫాస్ట్ ట్రెయిన్ హాల్ట్ విషయంలో చర్యలు తీసుకుంటున్నారని, అలాగే కొవ్వూరులో రైళ్లు ఆపేవిధంగా ప్రయత్నం చేస్తున్నారని, రాబోయే పుష్కరాల నాటికి రాజమండ్రి , కొవ్వూరు, గోదావరి స్టేషన్ల అభివృద్ధి చెయ్యడానికి సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వివరించారు. ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా రాష్ట్ర అభివృద్ధికి ఎంపీ పురంధేశ్వరి కట్టుబడి అనేక సమస్యలు కేంద్రానికి విన్నవించారని, ఆమె కృషితో ఏపీ రాష్ట్రానికి కేంద్రం నుంచి వేల కోట్ల రూపాయిల రైల్వే ప్రాజెక్టులు, మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. కొవ్వూరు, భద్రాచలం రైల్వే లైన్ కోసం ఆమె చేసిన ప్రయత్నం కూడా త్వరలో కార్యరూపం దాల్చబోతోందని ఆయన అన్నారు. ముఖ్యంగా రాజమండ్రి నగరాన్ని వారసత్వ నగరంగా ప్రకటించాలని ఇప్పటికే పురంధేశ్వరి పార్లమెంట్లో కోరారని ఆయన గుర్తుచేసారు. అనపర్తి, రాజానగరం, అలాగే మిగిలిన అసెంబ్లీ నియోజక వర్గాల సమస్యలపై ఎప్పటికప్పుడు ఎంపీ పురందేశ్వరి స్పందిస్తూ, వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నారని ఆయన చెప్పారు.

**షర్మిల వ్యాఖ్యలు అర్ధరహితం..**

జగన్ ది బురద రాజకీయం ...

వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ, ఒక్క బడ్జెట్ లోనే 50 వేల కోట్లు ఏపీకి ప్రయోజనాలు అయేట్టు కేంద్రం ప్రకటించింది. రైల్వేకి 9 వేలు కోట్లు కేటాయించారని చెప్పారు. కాంగ్రెస్ హయంలో ఏపీ కి ఇంత పెద్ద ఎత్తున సహాయం ఎప్పుడైనా చేశారా అని ఆయన ప్రశ్నించారు. జనం వరదల్లో ఉంటే జగన్ బురద రాజకీయం చేస్తున్నారని మరో ప్రశ్నకు సమాధానంగా ఆయన స్పందించారు. క్రిమినల్ పరామర్శించడానికి సమయం ఉన్న జగన్‌కి వరద బాధితులను పరామర్శించడానికి సమయం లేకపోవడం శోచనీయమని ఆయన ఎద్దేవా చేసారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయినప్పుడు 33 మంది చనిపోయారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పేర్కొంటూ, అప్పుడు జగన్ ఏమి చేసారని ప్రశ్నించారు. ఏమిచెయ్యలేని జగన్ కి మాట్లాడే అర్హత ఎక్కడ ఉందని ఆయన నిలదీసారు.



## నందిగామలో న్యాయవాదిపై
# దాడి దారుణం

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**తక్షణం కేంద్రం న్యాయవాదుల రక్షణ చట్టం చేయాలి**

**రాజమండ్రిలో ఆందోళన చేపట్టిన అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నందిగామలో న్యాయవాది ఎరగాని వీరబాబు పైన ఆయన కుటుంబ సభ్యుల పైన దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. నందివాడలో న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సహకార్యదర్శి బీర అరుణ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర ప్రతినిధులు, న్యాయవాదులు శుక్రవారం రాజమహేంద్రవరం జిల్లా కోర్టు సమీపంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కేంద్రం తక్షణం న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని, నందిగామలో న్యాయవాది వీరబాబు పైన జరిగిన దాడి దారుణమని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు ఎక్కువ అయ్యాయని, ఇప్పటికైనా కేంద్రం స్పందించాలన్నారు. సీనియర్ న్యాయవాది దాసరి అమ్ములు మాట్లాడుతూ సమాజ పరిరక్షణకు పాటుపడే న్యాయవాదుల కు రక్షణ లేకపోవడం శోచనీయమ న్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశి శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాది వీరబాబుపై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించా లన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు, న్యాయవాదులు కుంచె రాంబాబు, పి. లక్ష్మీ, నాగేశ్వర రావు, డాక్టర్ సత్యనారాయణ, సబ్బిళ్ళ సోమిరెడ్డి, కళ్యాణ్ దొర, సజ్జ వెంకటకృష్ణ, సాయిరాం, మురళి, తోట నాగేంద్రబాబు, రాజ్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత కార్యక్రమంపై ప్రజలకు మరింత
# అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ అర్. మహేష్ కుమార్**




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** స్వచ్ఛత కార్యక్రమం పై ప్రజలకు మరింత అవగాహన కల్పించి ఈనెల 14 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంపీడీవోలు పంచాయతీ అధికారులను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు. ఎంపీడీవోలు పంచాయతీ అధికారులతో ఆయన శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు సమావేశం నిర్వహించి స్వచ్ఛత హి సేవ కార్యక్ర మం అమలు నిర్వహణ తీరు పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని సంపూర్ణంగా కోరాలని ఆదేశించారు ప్రజలకు మరింత అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో చెత్తాచెదారాలు ఉన్న బ్లాక్ స్పాట్లను చెత్త తీయడానికి అనువుగా లేని ప్రాంతాలను గుర్తించి వాటిని ఆన్లైన్ చేస్తూ శ్రమదానంతో పరిశుభ్ర పరచాలని పరిశుభ్రం చేసిన పిదప తీసిన ఫోటోల ను మరల యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం, శ్రమదానం ద్వారా చెరువుల కుంటల వద్ద వ్యర్థపదార్థాలు తొలగింపు వంటి కార్యక్ర మాలను నిర్వహిం చాలని తెలిపారు ఈనెల 17వ తేదీ నుంచి సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం కింద అన్ని మున్సిపాల్టీల్లో, అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛతా హీ సేవ కార్య క్రమాలు, అన్నిచోట్ల శ్రమదానం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, రైల్వేస్టేషన్లు, చెత్త కుప్పలు, నల్లాల చుట్టు పక్కల మొదలగు ప్రదేశాల్లో మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహిం చాలన్నారు. ఈ మెగా శుభ్రత డ్రైవ్ లు చాలా యాక్టివ్ గా నిర్వహించాలన్నారు. ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈలు, విస్తరణాధికారులు, సంబంధిత అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛతా హి సేవ నిర్వ హణలో ప్రజల భాగ స్వామ్యం ఉండాలన్నా రు. సఫాయి కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించడం, ఆరోగ్య సదస్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ఈనెల 14 నుండి 17వ తేదీ వరకు సన్నద్ధ కార్య క్రమాలు ఈనెల17 నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు 25 రకాల క్లీనింగ్ కార్యక్రమాలు 15 రోజులు పాటు రోజు కొక రకం పరిశుభ్రత కార్యక్ర మం నిర్వహించాలని ఆదేశిం చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ప్రజలందరూ భాగస్వామ్యంతో నిర్వహిం చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంపూర్ణ స్వచ్ఛత, పట్ల ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థలు కార్పొరేట్ సంస్థల ప్రతి నిధులకు అవగాహన పెంపొందించి 15 రోజులు పాటు ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి జిల్లాను అత్యంత పరిశు భ్రంగా నిలపాలని సూచిం చారు. ఈనెల 17వ తేదీన స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి పౌరుల భాగ స్వామ్యంతో పెద్ద ఎత్తున శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈనెల 14 15 16 తేదీలలో చెత్తాచె దారాల బ్లాక్ స్పాట్లు, క్లీనింగ్ టార్గెట్ యూనిట్లు గుర్తించి మ్యాప్పింగుతో సహా వివరా లు యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. అక్టోబర్ 2 న అవార్డుల కొరకు తొమ్మిది రంగాల లో కార్మికులను ఎంపిక చేయాలన్నారు. ప్రివెం టివ్ హెల్త్ చెకప్ సఫారీ కార్మికులకు నిర్వహించ డం జరుగుతుందన్నారు వారి సంక్షేమానికి ఆరోగ్యానికి బీమా కల్పన కొరకు చర్యలు గైకొనడం జరుగు తుంద న్నారు. స్వచ్ఛత కార్యక్ర మానికి 15 ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్ నిధులను వినియోగించుకోవాలని సూచించారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టిసారించి రానున్న పక్షం రోజులలో ఏ గ్రామంలో కూడా రహదారులకు ఇరువైపులా చెత్తకుప్పలు లేకుండా చెత్తను పూర్తిగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు చేర్చాలని లేని పక్షంలో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. గ్రామాల లో చెత్తాచెదారాలు అంశం నిర్లక్ష్యంగా ఉండడం తగదని గ్రామాలలో చెత్తా చెదా రాలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల కీటక జనిత వ్యాధులు తోపాటు విషసర్పాలు, విపరీతంగా పెరిగి ప్రజలు నానా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆయన స్పష్టం చేశారు. భవిష్య త్తులో ఇటువంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా క్షేత్రస్థాయి అధి కారులు ప్రజల భాగస్వా మ్యంతో పటిష్టమైన చర్యలు గైకొనాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ డి రాంబాబు మున్సిపల్ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు

# స్థానికులు అంతర్జాతీయ క్రీడల్లోనూ రాణించాలి

- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
- 3 రోజుల బాల్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభం
- మండల అధికారులకు ఆహ్వానం లేదు
- మీడియాకూ కనీస సమాచారం లేదు
- క్రీడల నిర్వహణపై ప్రజల్లో ప్రచారం లేదు
- ఎన్.డి.ఎ. శ్రేణులు, అధికారులతో సరి








**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీడాకారులు అంతర్జాతీయ క్రీడల్లోనూ రాణించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి క్రీడాకారులు ఎదిగేలా, అక్కడ నుంచి అంతర్జాతీయ క్రీడల్లోనూ రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉన్నానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అభిలషించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం నిర్వహణా సారధ్యంలోని శ్రీసత్యదేవ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 16 ఏళ్ళ లోపు బాల, బాలికలకు 13 తేదీ నుంచి 15 వ తేదీ వరకూ వరుసగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2024 – 2025 పోటీలను శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రచారం చేస్తూండగా తూర్పు గోదావరి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహణా సారధ్యంలో శంఖవరం మండల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఈ పోటీలను తొలుత భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం చేసి, తర్వాత క్రీడా పతాకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. క్రీడా జ్యోతిని ప్రజ్వలనతో చేసి సభను ప్రారంభించారు. సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సభా, సభికులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. అందరికీ నమస్కారం. ఈ రోజు తొమ్మిదవ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2024 – 2025 పోటీలకు 13 జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు అందరికీ స్వాగతం. శుభాశీస్సులు. క్రీడలు దేహ దారుఢ్య ఆరోగ్యానికే గాక మానసిక ఆరోగ్య, ఉల్లాసానికి దోహద పడతాయి. ప్రతీ విద్యా సంస్థలోనూ క్రీడా ప్రాంగ ణాలు ఉండాలని నేను కోరుకుంటున్నాను. ఈ క్రీడల్లో రాణించి, మంచి క్రమశిక్షణ నేర్చుకుంటారని ఆశిస్తున్నాను. ఈ పోటీలు మా ప్రాంతంలో జరగడం మా అదృష్టంగా భావిస్తున్నాను. క్రీడాకారులకు ఎన్.డి.ఏ. కూటమి తరపున చేయాల్సిన సహాయాన్ని ఖచ్చితంగా చేసి తీరుతామని హామీ ఇస్తున్నాను. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం. ఓటమి పాలైతే దాన్ని మరింత సానుకూలంగా తీసుకుని క్రీడల్లో మరింత ముందుకు వెళ్ళాలే తప్ప ఓటమితోనే ఆగిపోకూడదు. ఈ రోజు ఈ పోటిల్లో మీరు ఇక్కడి వరకూ వచ్చారంటేనే మీరు విజయం సాధించి నట్టని, క్రీడా విజేతలకు ప్రత్యేక గుర్తింపు కూడా లభిస్తుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ క్రీడాకారులను ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉభయగోదావరి జిల్లాల తెలుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, శంఖవరం మండలం మాజీ ఉపాధ్యక్షుడు బొమ్మిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**క్రీడా ప్రచారం నిర్వహణపై నిర్లక్ష్యం ...**

ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2024 – 2025 పోటీలు ప్రభుత్వ కార్యక్రమమో, ప్రైవేటు కార్యక్రమమో తెలియనంత గొప్పగా ఈ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్టు పత్రికా ప్రసార మాధ్యమాల్లో ఏ విధమైన ముందస్తు ప్రకటనలు వెలువరించినట్టు లేదు. కనీసం ఈ క్రీడలను అన్నవరంలో నిర్వహిస్తున్నట్టు ఈ నియోజకవర్గంలోని ప్రజానీకం గాని, వీలైనంత మంది క్రీడాభిమానులు తిలకించేందుకు హాజరు అయ్యేలా ముందస్తుగా నియోజకవర్గంలో ఏ ప్రచారాన్నీ చేయలేదు. అంతెందుకు శంఖవరం మండలం ప్రధమ పౌరుడు, మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు పర్వత రాజబాబుని కూడా ఆహ్వానించలేదు. ఈయనకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం ప్రోటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానించారు. ఇదే విషయమై ఆయన్ని "విశ్వం వాయిస్" వివరణ కోరగా తనను ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఆహ్వానించలేదని రాజబాబు సాయంత్రం 6.20 గంటలకు వివరణ ఇచ్చారు. మండల విద్యాశాఖ, మండల ప్రజా పరిషత్తు, రెవిన్యూ శాఖల ప్రధాన అధికార్లను కూడా ఆహ్వానించలేదు. దీంతో వారి రోజు వారీ విధుల్లోనే నిమగ్నం అయ్యారు. ఈ అధికారులు కూడా తమను ఆహ్వానించలేదని ఓ ప్రశ్నకు వివరణగా ధృవీకరించారు. కనీసం అన్నవరంలో స్థానికంగా అందుబాటులో ఉన్న మీడియాకూ ఏవిధమైన ఆహ్వానం, కనీసం కాకితో కబురైనా పంపలేదు. దీంతో స్థానిక మీడియా ఆగ్రహించి కార్యక్రమానికి హాజరు కాకుండా అప్రకటిత బహిష్కరణను కొనసాగించింది. ఈ కార్యక్రమం మొత్తం క్రీడాకారులు, అనుకూల అధికారులు, ఎన్.డి.ఏ. పార్టీల శ్రేణులకు మాత్రమే పరిమితం అయ్యింది. తనకు ఆహ్వానం అందిందని, కానీ అనివార్య కారణాల వల్ల హాజరు కాలేక పోయాయని అన్నవరం గ్రామ ప్రధమ పౌరుడు, సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా సాయంత్రం 7.21 గంటలకు ఓ ప్రశ్నకు సమాధానంగా వివరణ ఇచ్చారు. ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన ఈ క్రీడల ప్రారంభం తొలి రోజునే ఇన్ని లోపాలు ఉంటే ఇక మిగతా రెండు రోజులూ ఇంకెన్ని లోపాలు బయట పడతాయో మరి. మీడియా ప్రతినిధులు హాజరు కాని ఈ సభలో మిగతా వారిని సంభోదించి నట్టుగానే యధాలాపంగా మీడియా సోదరులకు కూడా నమస్కారం అంటూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సంబోధించడం కొస మెరుపు ...!

## నేడు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ నగరం పర్యటన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడు తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి శనివారం ఉదయం 8 గం.లకువిజయవాడలో బయలుదేరి ఉ.10.40 గం.లకు రాజమహేంద్రవరం చేరుకుంటారు. ఉ. 11 గం. నుంచి ఉ.12గం.వరకు యూనివర్సల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం ఉ. 12 గం.ల నుంచి మ.2గంల వరకు రాజమహేంద్రవరం వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య కళాశాల నిర్మాణాలు, ఆసుపత్రిలోని వసతులను పరిశీలిస్తారన్నారు. తదుపరి వైద్యాధికారులతో సమీక్ష సమావేశన్ని నిర్వహిస్తారు.మ.2 గం.లకు రాజమహేంద్రవరంలో బయలుదేరి మ.3 గం.ల వరకు స్థానికంగా ఏర్పాటు చేరిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం మ.3 గం.లకు మధురపూడి విమానాశ్రమం చేరుకొని అక్కడ నుంచి విమానంలో బెంగుళూరు వెళతారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండల ఎస్ఐగా ఇటీవల కాలంలో నూతన భాధ్యతలు స్వీకరించిన ఎస్సై డి. రామ్ కుమార్ ను శుక్రవారం సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలివెల విలేకరులకు తెలియజేస్తూ పార్టీలకతీతంగా మండల ప్రజలకు న్యాయబద్ధంగా సేవలు అందించాలని తెలియ జేయడం జరిగిందని అన్నారు. ఎస్ ఐ కలిసిన వారిలో జిల్లా కమిటీ మెంబర్ నందమూరి చిట్టి స్వామి,మండల అధ్యక్షుడు సిద్ధే నాగరాజు, కడిదల రాధ, తెలగరాపు రమేష్ తదితరులు ఉన్నారు.

## రఘుదేవపురం గ్రామంలో గణపతి పూజలు అందుకున్న సినీ దర్శకుడు కాశీ విశ్వనాథ్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘు దేవపురం గ్రామం వినాయకుడు గుడి చెరువుగట్టు సమీపంలో శ్రీ పార్వతీ తనయ గణపతి దేవా ఆలయ కమిటీ యలమాటి రాజేష్ ఆధ్వర్యంలో సినీ దర్శకుడు,నటుడు,రచయిత యనమదల కాశీ విశ్వనాథ్ సిద్ధి వినాయక స్వామి మండపాన్ని సందర్శించి పూజలను అందుకున్నారు. ఈ సందర్భంగా యలమాటి రాజేష్ విలేకరులతో మాట్లాడుతూ కాశీ విశ్వనాథ్ స్వగ్రామం మండలంలో పురుషోత్తపట్నం గ్రామమేనని ఈయన మన మండలంలో జన్మించడం తెలుగు సినీ చరిత్రలో మండల ప్రజలకు ఎంతో మంచి పేరు వచ్చింది అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఒక నటుడుగా కాక మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ఆయన చేసి ప్రజల ఆదరాభిమానాలను పొందిన వ్యక్తని రాజేష్ అభివర్ణించారు. కాశీ విశ్వనాథ్ రఘుదేవపురం సిద్ధి వినాయకుడిని దర్శించుకునేందుకు రావడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ ప్రాంతం నందు ఏడవ ఉత్సవంగా జరుపుతున్నామన్నారు. సనాతన ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజం యువతి,యువకులు చిన్నారులంతా కలిసి భక్తి శ్రద్ధలతో మండలంలో వాడవాడలా గణపతి నవరాత్రులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని విఘ్నేశ్వరుని దివ్య ఆశిస్సులు ప్రజల అందరి పై ఉండి ఆయురారోగ్యాలు,పాడిపంటలుతో తులతూగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. మండలంలో అధికారులు నిమజ్జనం ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టారని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,ఎంపీ పురందేశ్వరి, తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి యువతకు ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు. ఈ నెల 17వ తారీఖున వినాయకుడిని నిమజ్జనం కొరకు ఊరేగింపుగా వెళుతున్నామని అందుకు ప్రజల సహకరించాలని అన్నారు. గణేష్ అనుగ్రహం అందరికీ ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజ్జి, మామిడాల సుబ్బారావు,మామిడాల సత్తిబాబు,సాలాపు పోసియ్య,కొమ్మన ఆంజనేయులు,సాల్వ హరికృష్ణ, పాతూరి అనంతలక్ష్మి మరియు శ్రీ పార్వతీ తనయ గణపతి దేవా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## మార్క్సిస్టు మేధావి, కామ్రేడ్ సీతారాం ఏచూరికి నివాళి



**చింతూరు, డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థి దశ నుండి జాతీయ రాజకీయాలలో మార్క్ లిస్ట్ మేధావిగా మహెూన్నతమైన వ్యక్తిగా కార్పొరేట్ సంస్థల దోపిడీపై మతోన్మాద విధానాలతో ప్రజల మోసాలు చేస్తున్న రాజకీయ విధానాలను ఎండగట్టిన అపర మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికి సిపిఎం, చింతూరు మండల కమిటీ నివాళి అర్పించింది. శుక్రవారం నాడు సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్స్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, ముర్రం రంగమ్మ, పూలమాల వేశారు నాయకులందరూ నివాళులు అర్పించి అనంతరం పార్టీ కార్యాలయంలో పల్లపు వెంకట్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పార్టీ మండల కార్యదర్శి సీసం సురేష్, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1952 లో చెన్నై నగరంలో పుట్టి హైదరాబాదులో విద్యాభ్యాసం చేస్తూ విద్యార్థుల సమస్యలపై అధ్యయనం చేస్తూ విద్యార్థి నాయకుడిగా 1984, లో అఖిలభారత విద్యార్థి సంఘ నాయకులగా ఎన్నికై ఆనాడు ఢిల్లీ జేఎస్టీయూ విద్యార్థి సంఘం నాయకుడుగా ఉంటూ విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీని సైతం నిలదీసి తన వీసీ పదవి నుంచి రాజీనామా చేసే విధంగా పోరాటం చేసిన మహా నాయకుడు అని ఆనాటి నుండి మార్క్సిస్టు పార్టీ కార్యకర్త నుండి మహా నాయకుడిగా జాతీయ నాయకుడిగా మేధావిగా ఎదిగారని నిరంతరం ప్రజా సమస్యల మీద ఉంటూ జాతీయ స్థాయిలో ప్రభుత్వాలు చేస్తున్న నిర్ణయాలపై రాజ్యసభలో తను ఉన్న మూడు దఫాలు కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలపై నిరంతరం ప్రభుత్వాలను హెచ్చరిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ మహా మేధావిగా దిగారని తను నమ్మిన మార్క్సిస్టు పార్టీ, సోషలిజం అజయమని తన నమ్మిన ఆశయాలు ముందుకు తీసుకువెళ్లడం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు మన ఏచూరి గారిని ఈనాడు గ్రామీణ స్థాయి నుండి దేశవ్యాప్తంగా యూపీఏ 1 ప్రభుత్వ సమయంలో ఆనాడు కామన్ మినిమం ప్రోగ్రాం అమలుకోసమే పేద ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, సామాన్య ప్రజానీకానికి ప్రశ్నించే హక్కు ఉండాలని, మహిళలకు రక్షణ ఉండాలని అనేక ప్రధానమైన తీర్మానాలను అమలు చేసే దాంట్లో ఉపాధికి చట్టబద్ధత కల్పిం చి దేశ ప్రజలలో పార్టీ ప్రతిష్టను పెంచిన మహా నేత అని ఈనాడు సీతారాం ఏచూరి గారు తన మృతిలో అనంతరం దహన సంస్కరణల సైతం లేకుండా పార్థివ దేహాన్ని ఎయిమ్స్ కి మెడికల్ పరీక్షల నిమిత్తం తన కుటుంబ సభ్యులు ఇచ్చారని మన నేత చనిపోయిన అనంతరం కూడా ఈ దేశంలోని మెడికల్ పరీక్షల కోసం ఇవ్వడం సీతారాం ఏచూరి గారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడమేనని మనమంతా కూడా భవిష్యత్తులో సోషలిజం సాధన లక్ష్యంగా పనిచేయాలని సామాన్య ప్రజన్నికానికి అండదండగా ఉండాలని ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మల్లం సుబ్బమ్మ, మడకం చిన్నయ్య, మొట్టం రాజయ్య, మొరం రంగమ్మ, చింతా రాంబాబు, సుబ్బారావు, నాగార్జున, నంద, దుర్గారావు, వెక, రాజ్ కుమార్, లెనిన్ పల్లపు రాములు, కారం రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

## సంతాన సాఫల్య కేంద్రాలకు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం..

- ఎంటీపి అనుమతులు, ధృపత్రాలు తప్పనిసరి.
- డి.ఎం.హెచ్.ఓ డా. వెంకటేశ్వరరావు



**బొమ్మూరు, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల సంతాన సాఫల్య కేంద్రాలు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం (ఏం టి పి) ధ్రువ పత్రములు,విధిగా ఎంటీపి అనుమతులు తప్పనిసరిగా పొంది ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కే.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, బొమ్మూరు నందు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం (ఏం టి పి యాక్ట్ 1971) జిల్లా కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల సంతాన సాఫల్య కేంద్రాలు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం (ఏం టి పి) ధ్రువ పత్రములు,విధిగా ఎంటీపి అనుమతులు తప్పనిసరిగా పొంది ఉండాలన్నారు. అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆస్పత్రుల్లో సంతాన సాఫల్య కేంద్రాలు నిర్వహిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంటీపి అనుమతులు పొంది సంతాన సాఫల్య కేంద్రాలు నిర్వహిస్తున్న ఆసుపత్రులు విధిగా ప్రతినెల నిర్దేశించిన ఫార్మేట్ లో నివేదికలను అందజేయాలని, ఆ నివేదికల ఆధారంగా భ్రూణ హత్యలను పాల్పడిన వారిని గుర్తించాలని కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లాలో ఏం టి పి అనుమతి కోసం చేసుకున్న వారి దరఖాస్తులు పరిశీలించుట జరిగిందని, అనుమతులు కోరుతూ వచ్చిన దరఖాస్తులను ఆయా ఆసుపత్రిలో సీనియర్ డివిజనల్ అధికారి వారి ద్వారా స్థల పరిశీలన జరిపించి అనుమతులు మంజూరు చేయుట అంశముపై ఈ సమావేశంలో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. సంధ్య, కమిటీ సభ్యులు గైనకాలజిస్టులు డా. టీ పద్మజ, సిహెచ్ శైలజ, ఎన్జీవో జి.మానస, పంచాయతీరాజ్ నుంచి పి శశాంక తది తరులు పాల్గొన్నారు.

## రాపిడో బైక్‌రైడర్స్ రేట్ కార్డు రేటును పెంచాలి

- నగరంలో రాపిడో ఆధారపడిన 600 మంది కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలి
- రాపిడో బైక్ రైడర్స్ సమస్యల పరిస్కారం చెయ్యాలని లేబర్ ఆఫీసర్ కి వినతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి నగరంలో రాపిడో బైక్ రైడర్స్ కార్మికుల సమస్యలు పరిస్కారం చెయ్యాలని స్థానికి ఏ. వి. అప్పారావు రోడ్డు లో ఉన్న ఏ సి ఎల్ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ కి వినతిపత్రం ఇచ్చారు. సుమారు 600 మంది వరకు రోప్పెన్ ట్రాన్స్ పోర్టు సర్వీస్ ప్రవేట్ లిమిటెడ్ లొ పనిచేస్తున్నారని యాజమాన్యం రైడర్స్ కు ఇవ్వవలసిన రేట్ కార్డు ఛార్జ్ ను తగ్గించి ఇస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు టి. అరుణ్ తెలిపారు. రేట్ కార్డు 9 రూ నుండి 6రు తగ్గించడం వల్ల రైడర్స్ మరింత నష్టపోతున్నారని అన్నారు. ప్రతి రైడ్ మీద యాజమాన్నం కెమిషన్ రూపంలో 30 శాతం తీసుకుదని దీనిని 40 శాతానికి పెంచి తీసుకోవడం వల్ల కార్మికుల కష్టాన్ని దొచుకుంటున్నారని అన్నారు. గతంలో ఇస్తున్న కనీస సౌకర్యలను తొలగిస్తున్నారని వీటిపై యాజమాన్యాన్ని కోరిన ఎటువంటి స్పందన లేకపోవడంతో సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మెలో ఉన్నారని తెలిపారు. లేబర్ అధికారులు జోక్యం చేసుకుని తక్షణమే సమస్య పరిష్మరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్, తులసి, రైడర్స్ శ్రీకృష్ణ,పైడిరాజు, వీరు,వెంకటేష్,తరుణ్, రాంబాబు తదితరులు

# ప్రకాష్‌నగర్ సిఐగా బాజీలాల్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ పోలీస్‌స్టేషన్ ఆఫీసర్ ఆర్.ఎస్.కె బాజీలాల్ నియమతులయ్యారు, శుక్రవారం నాడు ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లో సైబర్ సెల్ & సోషల్ మీడియా విభాగం లో పనిచేసారు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లో సిఐ గా పనిచేసిన అనుభవం ఉంది .ప్రకాష్ నగర్ సి ఐ గా బాజీలాల్ నియామకం పట్ల సహచర ఉద్యోగులు ఆనందం వ్యకం చేసారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రావాణా, బ్లేడ్ బ్యాచ్ ల పై ఉక్కుపాదం మోపుతామని అసాంఘిక శక్తులను నియంత్రించి , లా & ఆర్డర్‌ని పరిరక్షించి ప్రజలకు నాయ్యం చేస్తామ న్నారు, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ని పటిష్ట పరచి ప్రజలకు అందుబాటులో ఉంటామని బాజీలాల్ అన్నారు.

# శ్రీ కనకదుర్గసాయి ఆలయం దేవీ నవరాత్రుల రాట మహోత్సవం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక కోరుకొండ రోడ్డులోని దుర్గా సెంటర్ శ్రీ కనకదుర్గ సాయి ఆలయం దేవీ నవరాత్రుల నిర్వాహణకు సన్నాహకంగా శుక్రవారం రాట మహోత్సవం వైభవంగా జరిగింది.పలువురు నగర ప్రముఖులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు రాట మహోత్సవంలో పాల్గొని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గుడా మాజీ చైర్మన్, టీడీపీ నాయకుడు గన్ని కృష్ణ, బీజేపీ రాష్ట్ర నాయకురాలు,మాజీ కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి,కంటిపూడి శ్రీనివాస్ పద్మావతి,దుద్దిపూడి శ్రీనివాస్ పద్మావతి,జోన్నాడ వీర వెంకట సుబ్బారావు, శ్రీదేవి,మాజీ కార్పొరేటర్ జవ్వాది మురళీకృష్ణ,గంధం భైరవస్వామి, ఆకుల రాజు, జొన్నాడ దుర్గ, పినిశెట్టి సుబ్బరాజు,సత్తి సత్యనారాయణ, కాలెపు రవి, రాయుడు,మార్నిడి బాల,సుభాషిణి, పద్మావతి, దేవి, రాజీ,వి.భీమ శంకర్,బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దంపతుల నిత్యపూజ కార్యక్రమాలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 23 వ వార్డు నందివాడవారి వీధిలోని వజ్రగణపతి ఆలయం శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి మహోత్సవాలు,శ్రీ సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ 23 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం దంపతుల నిత్యపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.నిత్యపూజలో యలమర్తి చిరంజీవి నాగ మహాలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. నగర ప్రముఖులు మాజీ మేయర్ పంతం రజనీ శేషసాయి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు,దుర్గా ఫైనాన్స్ అధినేత ఎన్.వి.వి. ఎస్.ఎస్.రెడ్డయ్య స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీ సాయిగణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు చందాసత్రం మాజీ చైర్మన్,మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, పొత్తూరు యతిరాజ్ సంపత్ కుమార్, సరిదే ధన వెంకటేశ్వరరావు, కనమర్లపూడి చంద్రకాంత్, మారడుగుల సుబ్బయ్య, పేరూరి మహేంద్రనాథ్, వానపల్లి మురళీకృష్ణ, నంబూరి



కృష్ణ చైతన్య, సోమిశెట్టి భీమేశ్వరరావు, జ్యోతిరామ్ విఠల్ మోరే తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మె

Union Bank of India

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 27న దేశవ్యాప్తంగా యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు, అధికారులు సమ్మె సందర్భంగా ఇన్నిసుపేట యూనియన్ బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఇందులో ఆఫీసరు యూనియన్ సంఘ నాయకులు, ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి రావు, స్వాతి, డివి.ప్రసాద్, ఎంఎస్ఎన్.రాజు, మురళిధర్ మాట్లాడారు. మేనేజ్‌మెంట్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల బ్యాంక్‌లో అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. బ్యాంక్‌లో కోత్తగా నియామకాలు చేయకపోవడం వల్ల ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు అందడం లేదని మిగతా ఉద్యోగులపై పనిభారం పడుతుందన్నారు. తాత్కాలిక ఉద్యోగులను శాశ్వత నియామకాలు జరపనందున శ్రామిక దోపిడి జరుగు తుందన్నారు. బ్యాంక్ సమస్యలను యూనియన్ నాయకులతో కాకుండా కార్పొరేట్ ఏజెన్సీల సలహాలను, సూచనలను పాటించడం వల్ల పరిష్కారం కాకా ఖాతాదారులు దూరం అవుతున్నారన్నారు. యాజమాన్యం, ఆఫీసరు యూనియన్ నాయకులు సమస్యల పై చేసుకున్న ఒప్పందాలు అమలు చేయాలని, బ్యాంక్ అభివృద్ధికి యూనియన్ నాయకుల సూచనలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు అప్రంటిస్ నియామకాలు అపి శాశ్వత నియామకాలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషోర్,ప్రకాష్,వంశీ, గౌతమ్, అశోక్, వేంకటేశ్వరరావు, అంజలి, ఉమాదేవి, పుష్ప, పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** కాజులూరు–కాకినాడ కోటిపల్లి ప్రధాన రహదారిలోని శలపాక సెంటర్ లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాయవరం మండలం పసలపూడి గ్రామానికి చెందిన కుడిపూడి శ్రీనివాస్ (41) మృతి చెందాడు.ఈ ప్రమాద ఘటనకు సంబంధించి స్థానికులు,గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పసలపూడి గ్రామానికి చెందిన కుడిపూడి శ్రీనివాస్ కరప మండలం కొంగోడు గ్రామానికి చెందిన తన కుమార్తె ఇంటికి వెళ్ళాడు. అయితే శుక్రవారం తన కూతురు కూతురు మనుమరాలు పుట్టిన కావడంతో ఆ చిన్నారిని బైక్ పై కుర్చోబెట్టుకుని చాక్లెట్ లు,బిస్కెట్లు కొనేందుకు శలపాక సెంటర్ కు వెళ్ళి తిరిగి వస్తుండగా శలపాక






జంక్షన్ లో హైదరాబాద్ కు చెందిన పద్మావతి ప్రైవేట్ ట్రావెల్ బస్సు వెనుక నుంచి ఢీ కొట్టడంతో మనుమరాలు అయిన చిన్నారి ప్రాణాలతో బయటపడగా, తాతయ్య కుడుపూడి శ్రీనివాస్ స్పాట్ లో మృతి చెందారు.గొల్లపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రావెల్ బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని,బస్ ను గొల్లపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై ఎస్.తులసీరాం మీడియాకు తెలిపారు.జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లపాలెం పోలీసులువివరించారు.

# వరద బాధితులకు రూ.లక్ష విరాళం

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు చెక్ అందచేసిన బ్రహ్మ కుమారీలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం తాడితోట శీలం నూకరాజు కాంప్లెక్స్ శాఖకు చెందిన బ్రహ్మ కుమారీలు విరాళం అందచేశారు. రూ.లక్ష చెక్‌ను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు తిలక్ రోడ్డులోని వారి కార్యాలయంలో ఇంచార్జ్ బి.కె.మోహన్, పలువురు బ్రహ్మ కుమారీలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడను వరదలు ముంచెత్తడంతో వేలాది మంది అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం. వారికి సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన బ్రహ్మ కుమారీలను అభినందించారు. విజయవాడ ముంపు ప్రాంతాల ప్రజలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# మైనర్ అమ్మాయి కిడ్నాప్..

**ముద్దాయికి 15 రోజులు రిమాండ్**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పోలీస్‌స్టేషన్ సీర్.నెంబర్ –195/2024, యు/ఎచ్ అమ్మాయి మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది. పోలీసులు దర్యాప్తులో అయిన రామచంద్రపురం మండలం చోడవరం గ్రామానికి చెందిన ఉర్లగుంట వీరబాబు గుర్తించారు. వీరబాబు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన 17 సంవత్సరముల మైనర్ అమ్మాయిని కిడ్నాప్ చేసినందున వీరబాబును రామచంద్రపురం పోలీస్ వారు అరెస్టు చేసి రామచంద్రపురం ఏ జె ఎఫ్ సి ఎం కోర్ట్ వారి వద్ద హాజరుపరచగా కోర్టు వారు సదురు ముద్దాయికి 15 రోజులు రిమాండ్ విధించినారు.

# ఈ నెల 17న విశ్వకర్మ జయంతి..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17న విశ్వకర్మ జయంతిని కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

# మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా కల్యాణ మండపం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం వాస్తవ్యులు ప్రస్తుతం చెన్నైలో వుంటున్న ప్రముఖ ఆర్కిటెక్ ఇంజనీర్ బుద్ధవరపు సతీష్ 23వ వార్డు లో చెరువు గట్టు స్తలంలో నిర్మించబోయే కళ్యాణ మండపం స్తలాన్ని శుక్రవారం నాడు పరిశీలించడం జరిగింది. ఈ నూతన కల్యాణ మండపం నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ 50 లక్షల రూపాయలు ఎంపి నిధులు మంజూరు చేసి నిర్మాణానికి సమకూరుస్తున్నారని తెలియజేసారు. ఈ మేరకు సతీష్ సంబంధిత ప్లాన్లు చూసి పలు సూచనలు చెయ్యడం జరిగింది. అనంతరం సోయల్ టెస్ట్ రిపోర్టులను మున్సిపల్ ఇంజనీరింగ్, సచివాలయ సిబ్బంది ఆయనకు అందజేశారు.త్వరలోనే కల్యాణ మండపం ఎస్టిమేట్స్ పంపిస్తానని ఈసందర్భంగా ఆయన చెప్పారు.ఈ కల్యాణ మండపం పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వుండేలా ప్లాన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలానే ఇదే వార్డులో నిర్మాణంలో వున్న త్యాగరాజ గాన సభ నిర్మాణం పనులు కూడా సతీష్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,వైస్ చైర్మన్ కోలమూరు శివాజీ, 23వ వార్డు కౌన్సిలర్ వైసిపి చీఫ్ విప్ సాయిప్రసాద్ వాద్రేవు,కౌన్సిలర్లు నల్ల అంజమ్మ,కేత శీను, బాసిన నాగమణి,అంకం శీను,పార్టీ నాయకులు పెంటపాటి శ్రీను, పోతంశెట్టి కృష్ణ,కేతా శ్రీ ను,కోటి దుర్గారావు సచివాలయ,మున్సిపల్ సిబ్బంది పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోరమ్ ఫర్ ఆర్టిఐ కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం నియామకం

**ముఖ్య అతిధులుగా నులుకుర్తి వెంకటేశ్వరరావు**

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఫోరమ్ ఫర్ ఆర్టిఐ కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం నియామక కార్యక్రమం శుక్రవారం కాకినాడ జిల్లా కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ టీడీపీ ఎన్నికల సమన్వయకర్త సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరావు ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యులకి ఐడి కార్డులు అందజేశారు. కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ జట్ల శివశంకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్ మరియు లోకాయుక్త పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీలో స్వచ్ఛందంగా పని చేయాలని అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్ర మోహన్, జాతీయ సహాయ కార్యదర్శి అజయ్ ప్రసన్న కుమార్ సూచనలు మేరకు ముందుకు వచ్చే ప్రతీ ఒక్కరకి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే నీతి నిజాయితీగా న్యాయ బద్ధంగా వ్యవహరిస్తున్న ఎఫ్ ఆర్టీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పని చేయాలనుకొనే వారికి కమిటీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.చదువు కొన్న నూతన కమిటీ లో



ఎన్నికైన వారు ఎఫ్ ఆర్టీఐ సభ్యత్వం చేర్పించి నూతన కమిటీలు,సమావేశాలు నిర్వహించాలని, స్వచ్ఛందంగా రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో పర్యటనలు చేయాల్సి ఉంటుంది అని వివరించారు.కుల,మత,లింగ, పార్టీ పట్టింపులు ఉన్న వారు అనర్హులు. అందరితో సోషల్ గా ఉండాలని తెలిపారు.నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావడం చాల ఆనందంగా వుందని ప్రతి ఒక్కరకి ప్రశ్నించే అధికారం ఉందని అది స్వేచ్ఛయుతంగా ఉపయోగించుకోవాలని ఆర్టిఐ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరూ కూడా ప్రజా శ్రేయస్సుకు పాటుపడేలా వ్యవహరించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ఆర్టిఐ మెంబెర్స్ మండల ప్రెసిడెంట్స్, సెక్రటరీస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి విభాగంలో సమస్యలపై దృష్టి పెట్టాలి

**- ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సూర్య ప్రభకు వినతిపత్రం**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు ప్రధాన ఆస్పత్రి అయిన స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసూతి విభాగంలో చాలా కాలంగా సమస్యలు మహిళలను, పిల్లలను, రోగులను వేధిస్తున్నాయి. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు పురుడు పోసుకునేందుకు (డెలివరీ) భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇక్కడకు ఏజెన్సీ , గ్రామీణ ప్రాంతాల నుండి అధిక శాతం మంది పేదవారు వందలాది మంది డెలివరీ కోసం వస్తుంటారు.అయితే ఇక్కడ విధుల్లో ఉండాల్సిన డాక్టర్లు గాని, నర్సులు గాని, అనుబంధ విభాగాల సిబ్బంది గాని సక్రమంగా ఉండకపోగా, ఉన్న సమయంలో కూడా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని రోగులు వారి బంధువులు విమ ర్శిస్తున్నారు.గర్భిణీ స్త్రీలకు ఇక్కడ పురుడు పోచుకుంటే వారి బిడ్డలు బతుకుతారో లేదో అనే భయాందోళనల మధ్య బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతుంటారు. నిరుపేదలు, నిరక్షరాసులు ఆరోగ్యపరంగా పలు సమస్యలు ఎదురైనప్పుడు వాటిని సంబంధిత డాక్టర్ల, నర్సుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు చెందిన ఆకుల ఈశ్వర్ రావు కుమార్తె కేతా వాసవి దుర్గ తొలిసారిగా డెలివరీ చేసుకునేందుకు ప్రసూతి విభాగంలో ఈనెల 5వ తేదీన జాయిన్ అవ్వగా, సంబంధిత



డాక్టర్ల, నర్సుల పరివేక్షణ లోపం వల్ల బిడ్డ పురిట్లోనే మృతి చెందిన దానిపై వివాదం తలెత్తింది. ఈ సంఘటనపై ఆకుల ఈశ్వర్ రావు కొందరు అనుచరులతో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సూర్య ప్రభను కలిసి విధుల్లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లు సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సంఘటనపై విచారణ జరిపిస్తామని, ఇటు వంటి సంఘటనలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

# కన్నుల పండువగా సహస్ర దీపాలంకరణ

**- భారీగా పాల్గొన్న మహిళలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 23వ వార్డు నందివాడవారి వీధిలో వజ్రగణపతి ఆలయం శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు, శ్రీ సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ 23వ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి సహస్ర దీపాలంకరణ ఉత్సవం కన్నుల పండువగా జరిగింది.చందా సత్రం మాజీ చైర్మన్,మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ సూర్యకుమారి దంపతులు శాస్త్రోక్తంగా పూజ నిర్వహించి సహస్ర దీపాలంకరణ ప్రారంభించారు.మాజీ మేయర్ పంతం రజనీ



శేషసాయి స్వామి వారిని దర్శించుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై దీపాలు వెలిగించడంతో ఆ ప్రాంతమంతా దీపకాంతుల వెలుగులతో నిండిపోయింది. కార్యక్రమంలో రేణుక,సుమ, వెంకట నాగ హిమబిందు, అనంతలక్ష్మి, వెంకటలక్ష్మి, రజని, కుమారి, నాగ మహాలక్ష్మి, ప్రియదర్శిని, వెంకట లక్ష్మి,రమణి, సత్య వాణి,శిరీషా, హేమలత, వెంకటరమణ, రాధిక, గీతాంజలి, లక్ష్మీదివ్య, శారద, తులసి ,భాను, శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక వైద్యులకు ఎంతో ఉపయోగం

## ఘనంగా సర్జన్ల కాన్ఫరెన్స్ ప్రారంభం

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** ఔత్సాహిక వైద్యులతో పాటు శస్త్ర చికిత్సల విభాగంలో అనుభవం ఉన్న వైద్యులకు ఎంతో విధంగా ఈ కాన్ఫరెన్స్ ఉపయోగపడుతుందని పలువురు సీనియర్ వైద్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. శుక్రవారం కాకినాడలోని రంగరాయ మెడికల్ ఆడిటోరియంలో 47వ రాష్ట్ర అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చాప్టర్ (ఏపీఏఎస్ఐసిఓఎన్) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రస్థాయిలో శస్త్ర చికిత్స నిర్వహించే వైద్యులతో పాటు ఇతర దేశాల్లో ఉండే వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఏఎస్ఐఓఎన్ రాష్ట్ర చాప్టర్ చైర్మన్ డాక్టర్ కె శివశంకరరావు మాట్లాడుతూ ఈ సమావేశం మూడు రోజులు పాటు నిర్వహిస్తామని ఈ సమావేశంలో నూతనంగా వైద్య రంగంలో జరిగే అనుభవాలను కొత్త పాత డాక్టర్లు కలిసి తెలుసుకునేందుకు ఎంతో వీలుగా ఉంటుందన్నారు. అలాగే ఈ సమావేశానికి దేశ విదేశాల్లో స్థిరపడిన



ప్రముఖుల హాజరయ్యారని వారు చెప్పిన అనుభవాలు నూతనంగా స్వస్థత సర్జనులకు ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. అలాగే మాధ్యమాల ద్వారా శస్త్ర చికిత్స వైద్యులు తమ ప్రతిభ నిరూపించి వాటిని చూపించే అవకాశం కూడా ఉందన్నారు. అందువల్ల ఈ కాన్ఫరెన్స్ కొత్త, పాత, నవతర వైద్యులకు ఎంతో చుకునే విధానం వల్ల మేలు జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో చాప్టర్ రాష్ట్ర కార్యదర్శి పి ఫణి కుమార్ రెడ్డి, డాక్టర్ సూరపనేని సుష్మ, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి విశ్రాంత పర్యవేక్షకుడు ఏఎస్ కామేశ్వరరావు వివిధ ప్రాంతాలకు చెందిన వైద్యులు హాజరయ్యారు. అలాగే వివిధ మెడికల్ కంపెనీలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్జికల్, మెడికల్స్ పరికరాల సముదాయాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

# వరద బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ

**కాకినాడ జిల్లా (సామర్లకోట), విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో భారీ వర్షాలు, ఏలేరు ప్రాజెక్ట్ వరదల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్న సామర్లకోటలోని ఏపీఎస్డబ్ల్యూసీ గోదామును శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులతో కలిసి సందర్శించారు. వరద బాధితులకు అందించేందుకు ప్యాకింగ్ చేస్తున్న వస్తువుల నాణ్యత జేసీ ఈ సందర్భంగా





పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారీ వర్షాలు, ఏలేరు వరద కారణంగా ముంపుకు గురైయ్యిన బాధిత ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 25కేజీల బియ్యం, పంచదార, కంద్దిపప్పు, బంగాళా దుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున పిఠాపురం, గొల్లప్రోలు, యూ.కొత్తపల్లి, తొండంగి, ఏలేశ్వరం మండలాల పరిధిలో లోని గ్రామాలకు ఈ సరుకులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సిద్ధం చేసిన వస్తువులు ఎప్పటికప్పుడు గ్రామాల వారిగా తరలించి, బాధిత ప్రజలకు అందించాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ.ప్రసాద్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.బాల సరస్వతి, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ రాజు, సామర్లకోట మండలం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లయ్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక పంచదార వినాయక మండపంలో కుంకుమా పూజ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ స్థానిక జగన్నాధపురం నేతాజీ పార్క్ వద్ద గల శ్రీ సిద్ధి వినాయక విశాఖ ఫ్రెండ్స్ సర్కిల్ వారు ఏర్పాటు చేసిన పదిహేను అడుగుల పంచదార వినాయకుని మండపంలో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. కమిటీ వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గణపతి నవరాత్రులు ఘనంగా నివహిస్తున్నామని ఈ ఏడు పంచదార వినాయకుడిని నిలబెట్టామని నవరాత్రులలో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం చైత్ర షాలిని డ్రైవింగ్ స్కూల్ వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేశారని 200 వందలమంది మహిళలు కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.

## సూర్యనారాయణ దేవరకు పీహెచ్డీ ప్రదానం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వైసీ రత్నాకరం వద్ద పిహెచ్డి స్కాలర్ బోణం సూర్యనారాయణదేవరకు పీహెచ్డీ అవార్డు చేస్తున్నట్లుగా యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈయన "స్ట్రక్చరల్ ఎబ్సార్షన్ అండ్ ఎమిషన్ స్టడీస్ ఆఫ్ రేర్ ఎర్త్ డోప్డ్ గ్లాస్సెస్ ఫర్ ఫోటానిక్ అప్లికేషన్స్" అనే అంశముపై పరిశోధన చేశారు. ఈయన పరిశోధనా వ్యాసములు ప్రముఖ జాతీయ మరియు అంతర్జాతీయ పరిశోధనా పత్రికలలో ప్రచురితమైనవి. ఈయన కాకినాడలోని అన్నవరం సత్యవతి దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగ అధిపతిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఈయన గైడ్ ప్రొఫెసర్ వైసీ రత్నాకరం మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సువర్చల, పి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.తిరుపణ్యం అభినందనలు తెలియజేశారు.

## జడ్పీ ఇంచార్జ్ సీఈవోగా పారంశెట్టి బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా (సీఇఓ) పారంశెట్టి నారాయణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. నారాయణమూర్తి కాకినాడ డివిజనల్ డివెల్డిఓ విధులు నిర్వహిస్తూ ఇన్చార్జ్ సీఈవోగా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఇంతవరకు సీఈఓగా పని చేసిన ఏ శ్రీరామ చంద్రమూర్తి ఎన్నికల నిర్వహణ విధుల్లో భాగంగా కాకినాడకు వచ్చారు. తిరిగి తన మాతృశాఖ రెవెన్యూలో జిఏడీకి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలందాయి. సీఈవోగా బాధ్యతలు చేపట్టిన నారాయణమూర్తి జిల్లా పరిషత్ చైర్మన్ వి వేణు గోపాలరావుని జడ్పీలోని ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు.

# మండపేట వైసిపికి షాక్..

- టిడిపిలోకి వైసిపి కౌన్సిలర్...
- ఎమ్మెల్యేలు వేగుళ్ళ, నల్లమిల్లిల సమక్షంలో చేరిక
- అదే దారిలో ఇంకొందరు...?

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట 15 వ వార్డు వైసిపి కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాస్ ఆ పార్టీ కి షాక్ ఇచ్చారు. టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండపేట కౌన్సిల్ లో 30 మంది కౌన్సిలర్ లు వున్నారు. వీరిలో ఏడు గురు టిడిపి కౌన్సిలర్ లు వున్నారు. ఎన్నికల ముందు వైసిపి కౌన్సిలర్ కొవ్వాడ బేబి అప్పన్న బాబు టిడిపి లోకి వచ్చారు. అప్పటికి టిడిపి బలం ఎనిమిది మంది ఉండగా ఎన్నికల తర్వాత వైసిపి వైస్ చైర్మన్ పిల్లి గణేష్ తో బాటు మరో ఇద్దరు కౌన్సిలర్ లు మలసాని సీతామహాలక్ష్మి, చిట్టూరి సతీష్ లు టిడిపి లో చేరారు. ఇప్పుడు 15 వ వార్డు కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాస్ చేరగా 12 కు టిడిపి బలం చేరింది. వీరీ దారిలోనే మరో నలుగురు కౌన్సిలర్ లు టిడిపి తో టచ్ లోకి వచ్చినట్లు భోగట్టా. ఈ నేపథ్యంలో శుక్రవారం మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జో గేశ్వరరావు, అనపర్తి బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి ల సమక్షం లో గ్రంధి టిడిపి లోకి చేరారు. శ్రీనివాస్ అనుచరులు ఆకుల నాగు, తాడి రాము, రెడ్డి చింతయ్య, దొడ్డ వెంకటేష్, మట్టా వెంకటేశ్వరరావు, రాము వెంకన్న, సేనాపతి లక్ష్మణ్, ఉండమట్ల సూర్యం, అనంతబాబు, రమణ, రుద్రాక్షుల ప్రకాష్ లు వైసీపీని వీడి తెలుగుదేశంపార్టీలో చేరారు. తొలుత ఎమ్మెల్యే వేగుళ్ళను రామకృష్ణా రెడ్డి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే వేగుళ్ళ, మున్సిపల్ మాజీ చైర్మన్ చుంద్రు శ్రీ వర ప్రకాష్ లు టీడీపీ కండువాలు కప్పి



పార్టీలోకి ఆహ్వానించారు. గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలంటే విజనరీ లీడర్ ఒక్క చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు అందిస్తున్న ప్రజారంజక పాలనలో తాను కూడా భాగస్వామినై తన వార్డు అభివృద్ధికి పాటుపడేందుకు టీడీపీలో చేరినట్లు ఆయన తెలియజేశారు. పార్టీ లో చేరిన గ్రంధి శ్రీనివాస్ వేగుళ్ళను, రామకృష్ణారెడ్డి, ప్రకాష్ లను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, వాదా ప్రసాదరావు, గొడవర్తి రామచంద్రరావు, నామాల చంద్రరావు, కౌన్సిలర్లు చిట్టూరి సతీష్, యరమాటి గంగరాజు, మలసాని సీతామహాలక్ష్మి అప్పన్న, పిల్లి గణేష్, కాళ్ళకూరి స్వరాజ్య భవాని శ్రీనివాస్, నాయకులు జొన్నపల్లి సూర్యారావు, శిరంగి ఈశ్వరరావు, గుండు వీరతాతరాజు, కొవ్వాడ అప్పన్నబాబు, శెట్టి రవి, గున్నా శ్రీను, పాలచర్ల వెంకన్నబాబు, ముత్యాల లక్ష్మణమూర్తి, వంక వర శేఖరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అన్నివేళల అండగా ఉంటా : మంత్రి సుభాష్..

- శెట్టిబలిజ కులస్తులకు రుణపడి ఉంటాను : మంత్రి సుభాష్

**రామచంద్రాపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలో స్థానిక లైన్స్ కళ్యాణమండపం నందు టిడిపి, జనసేన,బిజెపి పార్టీలకు చెందిన శెట్టిబలిజ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని,వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని తెలియజేసారు. అలానే ముఖ్యంగా శెట్టి బలిజ కులస్తులకు రుణపడి ఉంటాను అన్నారు. టిడిపి, జనసేన,బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలు కష్టపడి పనిచేసి తనను ఎమ్మెల్యే చేశారని,అయితే తనకు శెట్టిబలిజ కోటాలో మంత్రి పదవిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఇచ్చారన్నారు. అలానే ఎమ్మెల్యే మంత్రి పదవి చేపట్టి వంద రోజులు అయిందని, ముఖ్యంగా నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో ఇంకా పర్యటించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోషణ మహోత్సవాలలో

# బాలింతలకు ఆరోగ్య సూచనలు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పోషణ మహోత్సవాలులో భాగముగా స్థానిక రామచంద్రపురం పట్టణం లోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా వారి సౌజన్యంతో నిర్వహించిన కార్య క్రమమునకు ముఖ్య అతిదిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి అయిన వాసంశెట్టి సత్యం, మునిసిపల్ చైర్ పర్సన్ గాధంచెట్టి శ్రీదేవి,వైస్ చైర్మెన్ శ్రీ కె శివాజీ,వార్డు కౌన్సిలర్లు,టిడిపి, జనసేన,బిజెపి వార్డు ఇన్ చార్జులు తదితర ప్రజా ప్రతినిధులు మరియు ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి వరాహాలక్ష్మి ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ అంగన్వాడీ టీచర్లు, మెప్మా టిఎంసి శ్రీమతి ఓ.మంగా దేవి,సి.ఓ మహాలక్ష్మి మరియు ఆర్పి లు ఈకార్య క్రమమునకు హాజరైనరు. ఈ సమావేశము యొక్క ముఖ్య ఉద్దేశ్యం గర్భిణీ స్త్రీ లు రక్త హీనతతో బాదపడకుండా తగు జాగర్తలు తీసుకోవాలి. పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీగా ఉన్నపుడే పోషకాహారం ఆకు కూరలు,పాలు,గుడ్లు, మంచి విటమిన్స్ కలిగిన ఆహారం తీసుకోవడం వలన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని మంచి పోషక విలువలు ఉన్న ఆహారపదార్ధములు గర్భిణితో ఉన్న సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలక్ష్మి చెప్పడం జరిగినది. చైర్ పర్సన్ మాట్లాడుచూ బిడ్డ పుట్టిన దగ్గర నుండి తల్లి పాలు బిడ్డకు సరిగా ఇవ్వాలని తల్లి పాలలో వ్యాది నిరోధక శక్తి పుస్కలంగా ఉంటాయని చెప్పడం జరిగినది. వి.సత్యం మాట్లాడుచు చంటి బిడ్డలు వ్యాదులు బారిన





పడకుండా తగు జాగ్రత్తగా చూసుకోవడం తల్లి భాద్యత. అలాగే వాల్ బేబీ షో నిర్వహించి తక్కువ వయసు ఎక్కువ బరువు ఉన్న పిల్లలను ప్రైజులు ఇవ్వడం జరిగినది. చిన్న పిల్లలు అంటే నాకు చాలా ఇష్టం అని చెప్పి ఒక సంవత్సరం లోపు వయసు కలిగిన పిల్లకు బహుమతులు ఇవ్వడం జరిగినది. పోషకాహార వారోత్సవములో భాగంగా మెప్మా వారు నిర్వహించిన పోషక విలువలు కలిగిన వంట పధార్ధములకు మొదటి,రెండవ బహుమతి ఇవ్వడం జరిగినది.

## జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు..



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** యువజన సర్వీసు శాఖ వారు (సెట్రాజ్) కాకినాడ,జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు 2024 శుక్రవారం నిర్వహించడం జరిగినది ఇందులో పిఠపూర్ రాజ కళాశాల వారు ప్రతిభను కనపరిచారు. మొత్తం 25 మంది ఈ పోటీలో పాల్గొనగా ఫోక్ డ్యాన్స్ లో ఫస్ట్ ప్రైజ్, ఫోక్ సాంగ్లో ఫస్ట్ ప్రైజ్ సాధించి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు అలాగే పెయింటింగ్లొ ద్వితీయ,తృతీయ బహుమతులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.వి. తిరుపణ్యం అభినందించారు. దీనికి ముఖ్య సమన్వయకర్తగా డా.ఎమ్.వేంకటేశ్వరరావు, మెంబర్గా అరుణ వ్యవహరించారు.

## వినాయక నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్






**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** వినాయక చవితి కార్యక్రమాలకు సంబంధించి ఈ నెల 16న వినాయక నిమజ్జనం చేసే ప్రాంతాలను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పరిశీలించారు. కాకినాడ రూరల్ మండలంలో పలు ప్రాంతాలు, కాకినాడ సూర్యారావుపేట బీచ్ లో గణేష్ నిమజ్జనం చేయనున్నందున అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను జేసీ రాహుల్ మీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి సంబంధించి ఎటువంటి ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనులు వేగవంతం చేసి, గణేష్ నిమజ్జనంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను జేసీ రాహుల్ మీనా ఆదేశించారు. ఈ పర్యటనలో జేసీ వెంట కాకినాడ రూరల్ తహసీల్దార్ ఏంవీవీ. సత్యనారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గుడ్లవల్లేరులో ఏచూరికి నివాళి

**గుడ్లవల్లేరు, విశ్వం వాయిస్ న్యూస్:** సీతారాం ఏచూరికి గుడ్లవల్లేరులో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులర్పించారు. గుడ్లవల్లేరు మండలంలోని వివిధ గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పిడుగు దేవసహాయం సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాండల భాద్యులు బి.వీశ్రీనివాసరావు, ఎమ్.జయలక్ష్మి, కెవిపిఎస్ మాజీ నాయకులు వారా పాపారావు, పలగని వెంకటేశ్వరరావు, జంగం మోహనరావు పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పంచాయితీ యూనియన్ నాయకురాలు చిరుగుపల్లె సత్తెమ్మ పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు జందుల వసుంధర, సిఐటియు మండల అధ్యక్షురాలు ఎమ్.జయలక్ష్మి పాల్గొన్నారు. వడ్లమాన్నాడు హరిజన వాడ అంబేత్కర్ సెంటర్ లో ఏచూరి చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంగంఉఊ మండల కార్యదర్శి కటికల యాకోబు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.



# ఘాటుగా జ్యోతి గ్లామర్ డోస్

ప్రస్తుతం సోషల్ మీడియాలో రెగ్యులర్ గా తెలుగు ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేస్తున్న ముద్దుగుమ్మలలో జ్యోతి పూర్వజ్ కచ్చితంగా టాప్ ప్లేస్ లో ఉంటుందని చెప్పొచ్చు. సీరియల్ యాక్టర్ గా జ్యోతి పూర్వజ్ కెరియర్ ప్రారంభించింది. తెలుగులో మనసు మమత సీరియల్ లో హీరో తల్లి పాత్రలో జ్యోతి రాయ్ అందరికి సుపరిచితం అయ్యింది. ఆ సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకి జ్యోతి రాయ్ బాగా చేరువయ్యింది. అయితే ఆమె టాలీవుడ్ యంగ్ దర్శకుడు సుకు పూర్వజ్ నీ పెళ్లి చేసుకున్న తర్వాత సీరియల్స్ కి స్వస్తి చెప్పింది. జ్యోతిరాయ్‌గా ఉన్న ఆమె పేరును జ్యోతి పూర్వజ్ గా మార్చుకుంది. సినీనటిగా ఆమె కెరియర్ బిల్డ్ చేసుకునే పనిలో పడింది. దానికి తగ్గట్లుగానే తనని తాను కంప్లీట్ గా మార్చుకుంటూ వస్తోంది. కెరియర్ ఆరంభంలో తల్లి పాత్రలకి పరిమితమైన జ్యోతి పూర్వజ్ ఇప్పుడు హాట్ లుక్స్ తో ఇన్ స్టాగ్రామ్ లో అందరిని ఆకర్షిస్తోంది. రెగ్యులర్ గా తన గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ హాట్ బ్యూటీగా తన ఇమేజ్ పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. ఈమె ఒక కీలక పాత్రలో నటించిన మాస్టర్ పీస్ అనే సూపర్ హీరో మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ సినిమాతో నటిగా తను ఇమేజ్ పెరుగుతుందని జ్యోతి పూర్వజ్ ఎక్స్ పెక్ట్ చేస్తోంది. దీంతోపాటు తన భర్త దర్శకత్వంలోనే మరో మూడు సినిమాలకు ఆమె కమిట్ అయ్యింది. అలాగే వేరొక ప్రొడక్షన్ లో లీడ్ రోల్ లో అవకాశం సొంతం చేసుకుంది. ఈ మూవీ షూటింగ్ కూడా ప్రారంభం అయినట్లు తెలుస్తోంది. కెరియర్ పరంగా బ్రేక్ ఇచ్చే మూవీ కోసం జ్యోతి పూర్వజ్ ఎదురుచూస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా జ్యోతి పూర్వజ్ ఇన్ స్టాగ్రామ్ అదిరిపోయే ఫోటోలని షేర్ చేసింది. గ్లామరస్ లుక్స్ తో తనని తాను షోకేస్ చేసుకుంటూ గ్లామర్ పిక్స్ పంచుకుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో జ్యోతి పూర్వజ్ స్టార్ హీరోయిన్స్ కి కూడా పోటీ ఇచ్చే అందంతో మెరిసిపోతోందనే మాట వినిపిస్తోంది. నెటిజన్లు జ్యోతి లుక్స్, అందంపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

సినీ వాయిస్ CINEMA

# కత్తి దూసిన కాంతార స్టార్

కన్నడ నటుడు రిషబ్ శెట్టి ఇటీవలే జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ గుర్తింపు నటుడిగా రిషబ్ శెట్టి పై మరింత బాధ్యత పెంచింది. కాంతార నటన మెచ్చి తెచ్చిన అవార్డు ఇది. ఆసినిమాకి ప్రీక్వెల్ కాంతార-2 చేస్తోన్న సమయంలో ఉత్తమ నటుడి ఎంపిక అన్నది? ఎంతో బరువైన బాధ్యత. ప్రస్తుతం ఆ సినిమా పనుల్లోనే రిషబ్ శెట్టి బిజీగా ఉన్నాడు. ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధం చేసుకుని రెడీగా ఉన్నాడు.బెంగుళూరు ఔటర్ లో కొన్ని భారీ సెట్లు నిర్మిస్తున్నారు. అతి త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా రిషబ్ శెట్టి న్యూలుక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఇందులో హీరో కత్తి దూసి కదనరంగంలోకి దూకుతున్న వీరుడ్ని హైలైట్ చేసాడు. కత్తి యుద్దానికి సంబంధించి ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు. ఒక చేతిలో రక్షక కవచం...మరో చేతిలో పదునైన కత్తి తో శత్రువుపై దూకడానికి సంసిద్ధమైన వేళ.మొలకి లంగోటా....నలుపు రంగు బనియన్ ధరించి వీరుడి ఫోజులో కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. రిశబ్ శెట్టి శరీరంలో భారీ మార్పులు తీసుకొచ్చినట్లు కనిపిస్తుంది. కాంతారలో చబ్బీ లుక్ లో కనిపించినా ప్రీక్వెల్ కోసం బాడీనీ షైన్ చేసాడు. చేతి కండలు తిప్పాడు. శరీరమంతా ఫిట్ గా కనిపిస్తుంది. ముఖంలోనూ సైతం కొన్ని మార్పులు కనిపిస్తున్నాయి. గుబురు గడ్డం కొన్ని నెలలుగా మెయింటెన్ చేస్తున్నాడు. ప్రీలుక్ ఈ రేంజ్ లో ఉందంటే? అసలైన యుద్ద వీరుడ్ని పోస్టర్ లో ఇంకే రేంజ్ లో హైలైట్ చేస్తాడో చూడాలి.



# పట్టు చీరలో పరిమళించిన సన్నీలియోన్!

సౌత్ లో ఎంట్రీ ఇచ్చి న నాటి నుంచి సన్ని లియోన్ లో ఎన్నో మార్పులొచ్చాయి. మునుపటిలా గ్లామర్ ట్రీట్ కి అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అలాగని పూర్తిగా దూరమవ్వడం లేదు. అవసరం మేర ఆ ర కమైన దుస్తుల్లో మెరుస్తుంది. కానీ వీలైనంత వరకూ తనలో ట్రెడీషనల్ భామనే ఎక్కువగా హైలైట్ చేస్తోంది. అమ్మడు తెలివిగా సౌత్ ఆడియన్స్ పల్స్ పట్టుకుని ముందుకెళ్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళం, కన్నడలో కొన్ని సినిమాలు చేసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ తో పాటు సౌత్ లోనే సైమల్టేనియస్ గా పనిచేస్తోంది. అక్కడకెళ్తే అక్కడ కల్చర్ కి తగ్గట్టు...ఇక్కడ కొస్తే సౌత్ కి తగ్గట్టు నడుచుకుంటుంది. విదేశీ నుంచి దిగుమతి అయినా స్వదేశీ భామలా చాలా విషయాలు తక్కువ సమయంలోనే అమ్మడు అవపోశాన పట్టేసింది. తాజాగా అమ్మడు వెడ్డింగ్ వోవ్స్ కవర్ పేజిపై మెరిసిన వైనానికి స్టన్ అవ్వాల్సిందే. అమ్మడు సంప్రదాయ పట్టు చీరలో పరిమళించిన తీరు చూస్తే ఆవిడి సన్నినా? అన్న సందేహం రాక మానదు. అంత అందంగా చీరందంలో తళుకులీనింది. మెరూన్ కలర్ లో ఉన్న పట్టు చీరపై మ్యాచింగ్ రవిక ధరించింది. మెడలో అందమైన ముత్యాల హారం వేసుకుంది. దీంతో నెక్ మరింత అందంగా హైలైట్ అవుతుంది. ఇక తలంతా దగ్గరకు ముడేసి కొప్పును గులీబాలు, మల్లెపూలతో అలంకరించింది. అలా సోపా పై పరిమళింది తన మార్క్ లుక్స్ వదిలే ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనేముంది. కుర్రాళ్ల గుండె ఝుల్లుమనడం ఖాయం.



# రాజానగరం మండల జనసేన పార్టీ విభాగాధిపతులు



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** రాజానగరం మండల జనసేన పార్టీ వివిధ విభాగాధి పతులను నియమించినట్లు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలి పారు. శుక్రవారం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో రాజానగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వేగిశెట్టి రాజు, గౌరవాధ్యక్షులు తోట రామకృష్ణ, సెక్రెటరీ అల్లం బాపిరాజు, అడిషనల్ సెక్రటరీ వేమవరపు సుబ్రమణ్యం, చీఫ్ సెక్రటరీ వాకపల్లి రాజు, ఉపాధ్యక్షులు జనవాణి ఇన్చార్జ్ అరిగెల రామకృష్ణ, జనసేన పార్టీ కమిటీ అడ్వైజర్ దేశాల శ్రీనివాస్, జనవాణి అడిషనల్ ఇన్చార్జ్ నూకతాటి శివ తదితరులు నియమించినట్లు శాసనసభ్యులు బలరామకృష్ణ తెలిపారు. వీరికి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఎన్డీఏ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి, జన సైనికులకు వీర మహిళలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరితో మమేకమై పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆధునిక గృహ నిర్మాణ రంగ అభివృద్ధికి క్రెడై కృషి అభినందనీయం

## రాజమండ్రిలో క్రెడై ఎక్సపో ను మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ప్రారంభం



**రాజమండ్రి, విశ్వంవాయిస్ న్యూస్ :** గృహ నిర్మాణ రంగంలో నానాటికి వస్తున్న ఆధునిక, సాంకేతిక నిర్మాణ పద్ధతులపైన, నిర్మాణ సారధులను, వినియోగదారులను ఒకే వేదికపై తీసుకురావడం క్రేడయి చేస్తున్న కృషి అభినంద నీయమని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక చెరుకూరి కళ్యాణమండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన క్రెడై ఎక్సపోను రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తో కలిసి కందుల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక శైలి, నిర్మాణ రంగానికి సులభత రంగా లబ్యమయ్యే బ్యాంకుల రుణాలు, గృహ నిర్మాణంలో వినియోగించే ఉపకరణాల తయారీ యూనిట్లు కంపెనీలు వినియోగదారులకు అందుబాటులో క్రెడై తీసుకురావడాన్ని వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాను మూడుసార్లు ఇటువంటి ఎగ్జిబిషన్లను ప్రారంభించానని, ప్రతిసారి నూతన వినియోగ వస్తువులను చూస్తున్నానని అన్నారు. ఈ ప్రదర్శన శని ఆది వారాలు కూడా జరుగుతుందని, రాష్ట్రస్థాయి ఎమ్ఎన్సి నిర్మాణ కంపెనీలు ప్రదర్శనకు ఉన్నాయని క్రెడై అధ్యక్షుడు బుడ్డిగ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో క్రెడాయ్ రాజమండ్రి ఎగ్జిక్యూటివ్ కమిటీ కి చెందిన గౌరవ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, చైర్మన్ సూరవరపు శ్రీనివాస కుమార్, అధ్యక్షులు మన్యం ఫణికుమార్, వైస్ ప్రెసిడెంట్ పూడి వెంకట శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ వెలుమూరి భీమశంకర్, వైస్ ప్రెసిడెంట్ మట్టపల్లి రంగ ప్రసాద్, జనరల్ సెక్రటరీ చల్లా



బాలమురళి కృష్ణ,ట్రెజరర్ టీవీ ఎల్ నరసింహారావు, జాయింట్ సెక్రటరీ జివివి సుబ్రమణ్యం, జాయింట్ సెక్రెటరీ వై గురుదేవ్, జాయింట్ సెక్రటరీ కోన మోహనరావు, గౌరవ సలహాదారు మన్నే సుబ్బారావు, గౌరవ సలహాదారు ఎం శ్యామలరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బల్ల వరప్రసాద్, వాసం త్రిమూర్తులు, ఇచ్చు శ్రీనివాస కిరణ్, అరిగెల పృథ్వీ చరణ్, కాటూరు మల్లికార్జునరావు, రావిపాటి రఘు గణేష్, కే వెంకటేష్, కొత్తల జితేంద్ర,కాంద్రేగుల చంద్రశేఖర్, కె నాగ సుమంత్, అనిల్ రుత్తల, అజయ్ ముర్లపూడి, ఆచంట తరుణ్, అజయ్ ముల్లపూడి, మల్లిన హరీశ్వరరావు, నందం లక్ష్మీనారాయణ తదితరులు క్రెడాయ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




# కోరుకొండ సర్పంచ్ దంపతులను జనసేన పార్టీలోకి ఆహ్వానించిన బత్తుల

## కోరుకొండలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్



**కోరుకొండ, విశ్వంవాయస్ న్యూస్ :** కోరుకొండ మేజర్ పంచాయతీ సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్ దంపతులను రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి జనసేన కండువా వేశారు. శుక్రవారం కోరుకొండ పంచాయతీ వద్ద పలువురు ఎన్డిఏ నాయకులు తదితరుల సమక్షంలో కర్రి లక్ష్మీసరోజ గణేష్ దంపతులకు బత్తుల బలరామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కోరుకొండ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాల పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, ఎన్డిఏ ఆధ్వర్యంలో కోరుకొండ మండలాన్ని మరింత అభివృద్ధి పథంగా నడిపిద్దామని నాయకులు తీర్మానించుకున్నారు. రాజానగరం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి కాలు మోపడానికి ఆస్కారంగా ఉన్న కర్రి దంపతులు జనసేనపార్టీ తీర్థం పుచ్చుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి అడ్రస్ లేకుండా పోయిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, కటకం చలం, బడగళ్లపాటి శ్రీనివాస్ పలువురు ఎన్డిఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం ఘటన కేసులో నిందితునికి 7 సంవత్సరాల జైలు శిక్ష



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అత్యాచారం ఘటన కేసులో నిందితునికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష 5000 రూపాయల జరిమానా అమలాపురం మండలం సాకుర్రు గ్రామానికి చెందిన నేలపూడి వీర వెంకట సత్యనారాయణ అదే గ్రామంలో యువతని బలత్కారం చేసే సమయంలో ఆమె కేకలు వేయగా అమ్మమ్మ విప్పర్తి వెంకట నారాయణమ్మ రావడంతో ఆమెను కొట్టి నిందితుడు పారిపోయాడు. యువత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి నెల 7వ తేదీ 2023 నా అప్పటి ఎస్సై పరదేశి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితునని అరెస్టు చేసి కోర్టు ఆదేశాలతో జైలుకు తరలించారు. అనంతరం రాజమండ్రి మహిళా కోర్టులో విచారణ లో కేసు నిరూపణ కావడంతో న్యాయమూర్తి బె న్నయ్య నాయుడు నిందితునికి జైలు శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరపున మారిశెట్టి నాగేశ్వరావు కేసు వాదించారు. ఈ సందర్భంగా కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ మహిళల పట్ల చిన్నారులు పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారికి చట్టపరమైన చర్యలు తప్పవని అని హెచ్చరించారు. కేసు దర్యాప్తుల్లో కీలక అధికారులుగా పనిచేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వీర బాబు. తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ వై శేఖర్ బాబు ను ఎస్పీ అభినందించారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com